# ఆహారపు అలవాట్లతోనే మధుమేహం, గుండె జబ్బులు

కాల గమనంలో మానవుల జీవన విధానాలు, ఆలోచనలు, ఆహారపు అలవాట్లు ఎంతగానో మారుతున్నాయి. ఇంటి వంటలను వదిలి బయట రుచులకు లొట్టలేస్తున్నారు పిల్లలు, పెద్దలు. శారీరక శ్రమకు దూరంగా, నిశ్చలంగా కూర్చొని చేసే ఉద్యోగాలతోనే కాకుండా స్మార్ట్‌ఫోన్లో తల దూర్చి తమను తామే మరిచి పోతున్నారు. నేటి అత్యాధునిక అంతర్జాల యుగంలో కుటుంబాలు సహితం విచిత్రమైన ఆహారపు అలవాట్ల వలయంలో చిక్కి తమ ఆరోగ్యాలను ప్రమాదకర దుస్థితికి దిగజార్చుకుంటున్నారు. జంక్ ఫుడ్స్, ప్రాసెస్డ్ ప్యాకేజ్డ్ ఫుడ్స్, కోలా లాంటి కార్బొనేటెడ్ షుగర్-స్వీటెన్డ్ శీతలపానీయాలను తీసుకోవడం నిత్యకృత్యం అవుతున్నది.

**చక్కెర-తీపి శీతలపానీయాలతో ప్రమాదకర అనారోగ్యాలు:**

2020 అధ్యయనం ప్రకారం ప్రపంచవ్యాప్తంగా విచ్చలవిడిగా చక్కెర-తీపి శీతలపానీయాలు (షుగర్-స్వీటెన్డ్ బ్రెవరేజెస్) సేవించడంతో సాలీనా కొత్తగా 2.2 మిలియన్ల టైప్-2 మధుమేహ కేసులు, 1.2 మిలియన్ల కార్డియోవ్యాసిక్యులార్ లేదా హృదయనాళ సంబంధ వ్యాధుల కేసులు బయట పడినట్లు తేల్చారు. ప్రపంచవ్యాప్త 184 దేశాల్లో నిర్వహించిన అధ్యయనంలో లాటిన్ అమెరికా, కరేబియన్, సబ్-సహారా ఆఫ్రికా ప్రాంతాల్లో అతిగా చక్కెర-తీపి శీతలపానీయాలను సేవించడం వల్ల మాత్రమే 11 - 24 శాతం వరకు అధికంగా మధుమేహ, గుండె జబ్బులు పెరిగినట్లు గమనించారు. కేవలం కొలంబియాలో 48 శాతం, మెక్సికోలో 33 శాతం అధికంగా మధుమేహ, కార్డియోవ్యాసిక్యులార్ కేసులు చక్కెర-తీపి శీతలపానీయాలు అపరిమితంగా తాగడం వల్ల నమోదు అవుతున్నట్లు తేలింది. దక్షిణ ఆఫ్రికాలో 15 - 28 శాతం వరకు కేసులు పెరగడం గమనించారు. చక్కెర-తీపి శీతలపానీయాలు అతిగా సేవించడం వల్ల టైప్-2 డయాబెటిస్/హృదయనాళ వ్యాధులతో పాటు అధిక బరువు లేదా స్థూలకాయం, పంటి జబ్బులు, కిడ్నీ సమస్యలు, లివర్ జబ్బులు, గౌట్ వ్యాధి, ఎముకల సాంద్రత తగ్గడం, బిపీ పెరగడం, స్ట్రోక్ రావడం, కిడ్నీలో రాళ్లు పడడం లాంటి పలు సమస్యలు వస్తాయి.

**శీతలపానీయాల పట్ల అవగాహన కలిగించే దుస్థితికి దిగజారిన ప్రపంచ దేశాలు:**

తమ జీవన విధానంలో తరుచుగా చక్కెర-తీపి శీతలపానీయాలలో ఎలాంటి పోషకాలు ఉండవని, వీటిని తాగడం వల్ల వెంటనే రక్తంలో షుగర్ స్థాయి పెరగడంతో బరువు పెరగడం, ఇన్సులిన్ నిరోకతతో పాటు జీవ వ్యవస్థ సంబంధ సమస్యలు బయట పడడం వల్ల ప్రమాదకర టైప్-మధుమేహం, గుండె జబ్బులు అతిగా నమోదు అవుతున్నాయని వివరిస్తున్నారు. మహిళల కన్న పురుషుల్లో ఈ అనారోగ్య సమస్యలు అధికంగా బయట పడడం గమనించారు. చక్కెర-తీపి శీతలపానీయాలు అత్యధికంగా సేవిస్తున్న మెక్సికన్లలో ఈ సమస్య ప్రమాదకరంగా మారడంతో ప్రభుత్వాలు ప్రజల్లో అవగాహన కల్పించటానికి చర్యలు తీసుకునే వరకు పరిస్థితులు దిగజారడం బాధాకరం. ఇలాంటి ప్రచారమే రానున్న రోజుల్లో అన్ని దేశాల్లో జరపవలసినా దుస్థితి రావచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

వ్యక్తిగత ఆరోగ్యానికి ప్రధాన కారణం మనం తీసుకునే ఆహారమే అని గమనించాలి. పోషకాహారాన్ని క్రమ పద్దతిలో తీసుకోవడంతో పాటు శారీరక వ్యాయామం, తగిన నిద్ర, ఆశావహ వాతావరణం, నిశ్చలంగా గంటల తరబడి కూర్చొని పని చేయకుండా గంట గంటకు కొద్ది సేపు లేచి నడవడం లాంటి అలవాట్లను చేసుకొని, జంక్/ప్రాసెస్డ్/బ్రెవరేజ్ డ్రింక్స్‌కు దూరంగా ఉంటూ, మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలి. ప్రమాదకర మధుమేహం, హృదయనాళ, బిపీ రుగ్మతలకు దూరంగా ఉందాం.

**- ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి**
9949700037

# జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2026లో పాల్గొననున్న ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, జనవరి 12: స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2026 ముగింపు కార్యక్రమంలో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ పాల్గొంటారు. న్యూఢిల్లీలో భారత మండపంలో జరిగే ఈ కార్యక్రమానికి జనవరి 12, సాయంత్రం 4:30 గంటలకు ఆయన హాజరవుతారు.

ప్రవాస భారతీయులకు ప్రాతినిధ్యం వహిస్తున్న యువ ప్రతినిధులతో పాటుగా దేశం నలుమూలలకు చెందిన 3,000 మంది యువతతో ప్రధానమంత్రి ముచ్చటిస్తారు. ఎంపిక చేసిన వారు 10 కీలకాంశాలపై ప్రధానమంత్రికి తమ ప్రజెంటేషన్ ఇస్తారు. జాతీయ ప్రాధాన్యమున్న రంగాల్లో యువతకున్న దృక్పథాలు, ఆచరణ సాధ్యమైన ఆలోచనలను వారు వివరిస్తారు.

ఈ కార్యక్రమంలో వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్-2026 వ్యాసాల సంకలనాన్ని ప్రధానమంత్రి ఆవిష్కరిస్తారు. దీనిలో దేశాభివృద్ధి ప్రాధాన్యతలు, దీర్ఘకాలిక దేశ నిర్మాణ లక్ష్యాల గురించి యువత రాసిన వ్యాసాల నుంచి ఎంపిక చేసిన వాటిని ప్రచురించారు.

భారత యువత, జాతీయ నాయకత్వం మధ్య నిర్మాణాత్మక అనుసంధానాన్ని అందించే జాతీయ వేదికగా రెండో విడత వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్‌ను రూపొందించారు. ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని లక్ష మంది యువతను ఈ రంగంలోకి తీసుకురావాలని స్వాతంత్ర్య దినోత్సవం నాడు ప్రధాని ఇచ్చిన పిలుపునకు అనుగుణంగా వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ ఉంది. ఇది వికసిత్ భారత్ కోసం వారి ఆలోచనలు వాస్తవరూపం దాల్చేలా జాతీయ వేదికను అందిస్తుంది.

2026 జనవరి 9 నుంచి 12 వరకు వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2026ను నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా వివిధ దశల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 50 లక్షల మంది యువత పాల్గొన్నారు. డిజిటల్ క్విజ్, వ్యాసరచన పోటీలు, రాష్ట్ర స్థాయి విజన్ ప్రజెంటేషన్లతో ఈ పోటీలను మూడు దశలుగా నిర్వహించారు. ప్రతిభ ఆధారంగా జాతీయ స్థాయి ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనేందుకు యువ నాయకులను ఎంపిక చేశారు.

మొదటి సంచికకు కొన్ని కీలకమైన మార్పులు చేసి రెండో సంచికను రూపొందించారు. దీనిలో డిజైన్ ఫర్ భారత్, టెక్ ఫర్ వికసిత్ భారత్ - హ్యాక్ ఫర్ ఏ సోషల్ కాజ్, మరింత విస్తరించిన ఇతివృత్తాలు ఉన్నాయి. వీటితో పాటుగా మొదటిసారిగా అంతర్జాతీయ భాగస్వామ్యానికి చోటు కల్పించారు. ఇవి ఈ కార్యక్రమ పరిధిని, ప్రభావాన్ని మరింత బలోపేతం చేశాయి.

## భారతీయ యువత అసమాన సామర్థ్యం, అంకితభావానికి ప్రధాని ప్రశంస

న్యూఢిల్లీ, జనవరి 12:భారతీయ యువత స్ఫూర్తిని, అంకితభావం కనబరుస్తోందని, 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్' వేదిక ద్వారా దేశ యువతతో ముచ్చటించేందుకు ఆసక్తితో ఎదురుచూస్తున్నానని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు చెప్పారు.

దృఢమైన, సుసంపన్నమైన దేశాన్ని నిర్మించడంలో కీలక శక్తి భారతీయ యువతేనని, వారి అసమానమైన సామర్థ్యం, నిబద్ధత ప్రశంసనీయమని ప్రధానమంత్రి అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న యువత, తమ ఆలోచనలను, ఆకాంక్షలను పంచుకునే వేదికగా ఈ చర్చా కార్యక్రమం నిలుస్తుందన్నారు. అలాగే వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు తోడ్పడుతుందని తెలిపారు.

సామాజిక మాధ్యమం ఎక్స్‌లో శ్రీ మన్సుఖ్ మాండవీయ రాసిన పోస్టుకు శ్రీ మోదీ స్పందిస్తూ ''అద్భుతమైన ఉత్సాహం, సాటిలేని పట్టుదలతో కూడిన మన యువతరం శక్తివంతమైన, సుసంపన్నమైన దేశ నిర్మాణానికి నడుం బిగించింది.

'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్' వేదికపై యువ మిత్రులతో ముచ్చటించేందుకు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను. ఈ కార్యక్రమంలో భాగంగా జనవరి 12న మీ అందరినీ కలుస్తాను."

# ఉదయపూర్‌లో జాతీయ స్థాయి వర్క్‌షాప్: 'సహకార్ సే సమృద్ధి' దార్శనికతతో సహకార రంగ సంస్కరణలపై సమీక్ష

న్యూఢిల్లీ, జనవరి 12: గౌరవ భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ మార్గనిర్దేశం, నాయకత్వంలో- సమ్మిళిత వృద్ధి, గ్రామీణ సంక్షేమం, క్షేత్రస్థాయిలో ఆర్థిక సాధికారతలను సాధించేందుకు సహకార రంగాన్ని కీలక చోదక శక్తిగా నిలిపేలా.. ఆయన పిలుపునిచ్చిన 'సహకార్ సే సమృద్ధి' లక్ష్యంగా.. ఆ రంగాన్ని బలోపేతం చేయడంపై రాజస్థాన్‌లోని ఉదయపూర్‌లో 2026 జనవరి 8, 9 తేదీల్లో రెండు రోజుల జాతీయ స్థాయి వర్క్‌షాప్, సమీక్ష సమావేశాన్ని నిర్వహిం చారు. గౌరవ కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా సమర్థ నాయకత్వంలో.. ఈ లక్ష్యాన్ని సహకార మంత్రిత్వ శాఖ ఆచరణలోకి తెస్తోంది. సహకార సంస్థల బలోపేతం, పారదర్శకతను పెంచడం, వాటి ఆర్థిక పరిధిని దేశవ్యాప్తంగా విస్తరించడం లక్ష్యంగా విస్తృతంగా సంస్కరణలు చేపట్టింది.

భారత ప్రభుత్వ సహకార మంత్రిత్వ శాఖ నిర్వహించిన ఈ వర్క్‌షాప్‌లో.. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల కార్యదర్శులు, సహకార సంఘాల రిజిస్ట్రార్ లతో పాటు సహకార వ్యవస్థకు చెందిన కీలక భాగస్వాములు పాల్గొన్నారు. మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు, ఇతర ప్రముఖుల సమక్షంలో.. సహకార శాఖ కార్యదర్శి డాక్టర్ ఆశిష్ కుమార్ భూటానీ ఈ వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. రాజస్థాన్ ప్రభుత్వ సహకార శాఖ కార్యదర్శి శ్రీమతి ఆనంది ప్రసంగిస్తూ, సదస్సుకు విచ్చేసిన ప్రతినిధులకు స్వాగతం పలికారు.

కేంద్రం - రాష్ట్రాలు/ కేంద్ర పాలిత ప్రాంతాల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడం, భావ వినిమయాన్ని ప్రోత్సహించడం, సహకార రంగానికి పునరుత్తేజాన్నిచ్చే వినూత్న విధానాలను ప్రోత్సహించడమే ఈ వర్క్‌షాప్ ముఖ్య ఉద్దేశ్యమని.. సహకార శాఖ కార్యదర్శి తన కీలకోపన్యాసంలో స్పష్టం చేశారు. సహకార సంఘాలు చాలా ఏళ్లుగా నష్టాల్లోనే ఉన్నాయన్నారు. ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించడంతోపాటు సంప్రదాయ, సామాజిక మాధ్యమాల ద్వారా సానుకూల విజయగాథలకు ప్రాచుర్యం కల్పించడం ద్వారా.. వాటిని ప్రధాన స్రవంతిలోకి తీసుకురావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. బనస్కాంత డెయిరీని ఒక ఆదర్శ ఉదాహరణగా పేర్కొన్నారు. బలమైన, కార్యకలాపాల్లోని ప్రతి దశలోనూ సమగ్రమైన వ్యవస్థను అభివృద్ధి చేయడం ద్వారా.. కరువు పీడిత ప్రాంతమైన ఆ జిల్లాలో రోజుకు దాదాపు 90 లక్షల లీటర్ల పాలను ఎలా ఉత్పత్తి చేయగలిగారో వివరిం చారు. మార్పు దిశగా సహకార రంగానికి గల విప్లవాత్మక శక్తికి ఇదే నిదర్శనమన్నారు. సహకార బ్యాంకులపై ఉన్న రెండు రకాల నియంత్రణ సమస్యను పరిష్కరిం చడం, బోర్డు ఎన్నికల ప్రక్రియ లను మెరుగుపరచడం, క్షేత్రస్థా యి పరిస్థితులను అర్థం చేసుకునేలా పర్యటనలను ప్రోత్స హించడం, ఏకాభిప్రాయంతో నిర్ణయాలు తీసుకునే సంస్కృతిని పెంపొందించడం వంటి కీలక సంస్కరణల ఆవశ్యకతను ఆయన స్పష్టం చేశారు. గ్రామీణ, పట్టణ సహకార బ్యాంకుల నియంత్రణ నిబంధనల సరళీకరణ, అలాగే పాలనాపరమైన లోపాలను సరిదిద్దడం లక్ష్యంగా.. ఆర్బీఐ, ఆర్థిక మంత్రిత్వ శాఖతో సహకార మంత్రిత్వ శాఖ ఎప్పటికప్పుడు చర్చిస్తోందని ఆయన వివరిం చారు.

స్వయం సహాయక బృందాలను సహకార సంఘాలతో అనుసంధానించడం, తక్కువ వ్యయంతో కరెంట్ ఖాతాలు, పొదుపు ఖాతాల నిధులను పెంచడం కోసం.. సహకార సంస్థలన్నీ సహకార బ్యాంకుల్లోనే ఖాతాలు తెరవడాన్ని తప్పనిసరి చేయడం, ఈశాన్య రాష్ట్రాలకు ప్రత్యేక చేయూత వంటి ప్రధాన కార్యక్రమాలను డాక్టర్ ఆశిష్ కుమార్ భూటానీ వివరించారు. ఇవేకాకుండా, ప్రతిపాదిత సహకార విశ్వవిద్యాలయం ద్వారా నైపుణ్యాభివృద్ధి, ముస్సోరీలోని ఎల్బీఎస్ఎన్ఏఏ సహకారంతో శిక్షణ కార్యక్రమాల నిర్వహణలను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. ఇ - కామర్స్ వేదికలు, ప్రతి దశలోనూ కార్యకలాపాల్లో సమగ్రాభివృద్ధి ద్వారా ఆర్థిక వ్యవస్థలో సహకార రంగ వాటాను మూడు రెట్లు పెంచాలన్న ఆశయాన్ని ఆయన పునరుద్ఘాటించారు.ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల కంప్యూటరీకరణ, వ్యవసాయ - గ్రామీణాభివృద్ధి బ్యాంకులు, ఆర్సీఎస్ కార్యాలయాలు, అలాగే ఎంపీపీసీఎస్ వంటి పథకాల అమలు, బహుళార్థ పాడి సహకార సంఘాలు (ఎండీసీఎస్), బహుళార్థ మత్స్య సహకార సంఘాలు (ఎంఎఫ్ సీఎస్) వంటి కీలక కార్యక్రమాల్లో పురోగతిని పరిశీలించేందుకు ఓ ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ప్రపంచంలో అతిపెద్ద ధాన్యాగార నిర్మాణ కార్యక్రమంతోపాటు ఉమ్మడి సేవా కేంద్రాలు, ప్రధాన మంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలు (పీఎంకేఎస్కే), పీఎం జనఔషధి కేంద్రాలు సహా పీఏసీఎస్ల అదనపు సేవల విస్తరణ వంటి అంశాలపైనా చర్చలు జరిగాయి. సహకార బ్యాంకింగ్ సంస్కరణలు, నేషనల్ కో ఆపరేటివ్ ఆర్గానిక్ లిమిటెడ్, నేషనల్ కో ఆపరేటివ్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్, భారతీయ బీజ్ సహకారి సమితి లిమిటెడ్ వంటి డిజిటల్ కార్యక్రమాలతోపాటు.. శ్వేత విప్లవం 2.0కు ప్రోత్సాహంపై కూడా ఈ సదస్సులో చర్చించారు.

జాతీయ సహకార డేటాబేస్‌ను బలోపేతం చేయడం, వివిధ రాష్ట్రాల్లో కార్యకలాపాలు నిర్వహించే సహకార సంఘాల్లో సంస్కరణలను ముందుకు తీసుకెళ్లడం ఈ వర్క్‌షాప్ మరో ముఖ్య లక్ష్యం. ఏపీఐ అనుసంధానం, జీవీఏ అంచనా కోసం వార్షిక టర్నోవరు, లాభనష్టాల డేటాను అప్‌డేట్ చేయడం, సహకార సంస్థలను 'జెమ్' పోర్టలులో చేర్చడం, లిక్విడేషన్ ప్రక్రియలను వేగవంతం చేయడం, సహకార సంఘాల నిర్వహణను బలోపేతం చేయడం, ఇ-కామర్స్ వేదికల వంటి అంశాలపై రాష్ట్రాలు తమ అనుభవాలను పంచుకున్నాయి. ఎల్బీఎస్ఎన్ఏఏ, త్రిభువన్ సహకారీ యూనివర్సిటీ, జాతీయ సహకార శిక్షణ మండలి (ఎన్సీసీటీ), విక్రాంత్ మెహతా జాతీయ సహకార నిర్వహణ సంస్థ (వీఏఎంఎన్ఐసీవోఎం) వంటి సంస్థల ద్వారా... మహిళలు, యువత, అణగారిన వర్గాలకు అవకాశాలపై ప్రధానంగా దృష్టి సారిస్తూ.. బలమైన నాయకత్వం, సుపరిపాలన, నైపుణ్యాభివృద్ధి ద్వారా భవిష్యత్ సన్నద్ధంగా ఉన్న సహకార సంఘాల నిర్మాణంపై కూడా ఈ వర్క్‌షాప్ ప్రధానంగా దృష్టి సారించింది.

సహకార రంగ బలోపేతం కోసం జరుగుతున్న రెండు రోజుల జాతీయ స్థాయి వర్క్‌షాప్, సమీక్ష సమావేశానికి కొనసాగింపుగా.. 'సహకార్ సే సమృద్ధి పీఏసీఎస్‌ల భవిత' పేరుతో ఓ ప్రత్యేక సదస్సును రెండో రోజు నిర్వహించారు. నిర్దేశిత కార్యక్రమాల ద్వారా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సాధికారతపై ఇది ప్రధానంగా దృష్టి సారించింది. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పునరుద్ధరణలో సహకార బ్యాంకులు కీలక పాత్ర పోషిస్తాయని ఈ చర్చ స్పష్టం చేసింది. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాలు తమ అనుభవాలను, అత్యుత్తమ పద్ధతులను వివరిం చాయి. నగదు రహిత పీఏసీఎస్ - నిర్వహణ సమాచార వ్యవస్థల (ఎంఐఎస్)ను తమిళనాడు వివరించింది. సహకార సంఘాల కోసం అంకుర సంస్థల సానుకూల వ్యవస్థ దిశగా అందిస్తున్న ప్రోత్సాహంపై ఆంధ్రప్రదేశ్ ప్రదర్శన ఇచ్చింది. జిల్లాల వారీగా నిర్దేశిత వ్యాపార ప్రణాళికలపై కేంద్రపాలిత ప్రాంతమైన జమ్మూకాశ్మీర్ వివరించింది. అలాగే నమూనా సహకార గ్రామాలపై నాబార్డ్ ప్రదర్శననిచ్చింది. సభ్యత్వ నమోదు కార్యక్రమాలపై ఉత్తర ప్రదేశ్ వివరించింది. వీటితో పాటు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, రాష్ట్రాల మధ్య ఆధునిక నిల్వ - సరఫరా వ్యవస్థల అనుసంధానంపై నాబార్డ్ సంప్రదింపుల విభాగమైన నాబ్‌కాన్స్ ప్రదర్శన ఇచ్చింది. పీఏసీఎస్‌ల బలోపేతం, వాటి ఆర్థిక స్థిరత్వాన్ని మెరుగుపరచడం, భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనేలా తీర్చిదిద్దడం వంటి అంశాలతో కూడిన ఓ సమగ్ర వ్యూహం ఆవశ్యకమని ఈ సదస్సు స్పష్టం చేసింది.

# దుర్గగుడిలో అపచారాలకు ప్రాయశ్చిత్తంగా పూజలు

## -కామధేనువు అమ్మవారి వద్ద వైఎస్సార్‌సీపీ నేతల పూజలు



విజయవాడ, జనవరి 12: దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న వరుస అపచారాలకు ప్రాయశ్చిత్తంగా విజయవాడలోని కామధేనువు అమ్మవారి వద్ద వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఈ రోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పట్టుచీర, గాజులు సమర్పించి ప్రత్యేక పూజలను మాజీ దేవాదాయ శాఖ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు నిర్వహించారు. ఈ సందర్భంగా వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి అమ్మవారి గుడి ఏదో ఒక వివాదంలో చిక్కుకుంటోందని ఆరోపించారు. భవానీ దీక్షల ఇరుముడులు చైర్మన్, ఈవో మోస్తున్నారని, ఇది పాలకమండలి అపచారమని విమర్శించారు. మూడు గంటలపాటు దేవాలయాన్ని చీకట్లో ఉంచడం దారుణమన్నారు. దేవాదాయ, విద్యుత్ శాఖలు ముఖ్యమంత్రి పరిధిలోనే ఉన్నా ఎందుకు చర్యలు లేవని ప్రశ్నించారు. అభిషేకానికి వాడే పాలల్లో పురుగులు రావడం, గుడిపై కేక్ కట్ చేయడం హేయమని అన్నారు.

లడ్డు కౌంటర్ వద్ద కరెంట్ షాక్ ఘటన, వరుస అపచారాలు భక్తుల మనోభావాలను దెబ్బతీశాయని చెప్పారు. భక్తులకు కృష్ణానదిలో స్నాన సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ఇతర ఆలయాల్లోనూ అపచారాలు, భద్రతా లోపాలు పెరిగాయని, దేవస్థాన ఆస్తులపై ప్రభుత్వం కన్నేసిందని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ, ఎన్నో ఘటనలు జరిగినా మౌనం వహించామని, ఇప్పుడు పరిస్థితి హద్దులు దాటిందన్నారు. గోశాల తరలింపు, ప్యాకెట్ పాలతో అభిషేకాలు, సక్రమంగా జరగని అన్నదానం తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. చిన్న అర్చకులకు నోటీసులు ఇచ్చి వేధింపులు చేస్తే ఊరుకోబోమని స్పష్టం చేస్తూ, హిందూ ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ రాసిన భాగ్యలక్ష్మి, కార్పొరేటర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహా శాస్త్రవేత్త విగ్రహ ఆవిష్కరణ..

విజయవాడ, జనవరి 12: ప్రపంచ వైద్య విజ్ఞానానికి ఎనలేని సేవలందించిన మహా శాస్త్రవేత్త డా. యెల్లాప్రగడ సుబ్బారావు జయంతిని పురస్కరించుకుని, విజయవాడలోని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో ఈ రోజు పరిశోధనా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డా. యెల్లాప్రగడ సుబ్బారావు విగ్రహాన్ని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆవిష్కరించారు.

ఆధునిక వైద్య శాస్త్రానికి పునాదులు వేసిన డా. సుబ్బారావు సేవలను స్మరించుకుంటూ అందరు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముప్పై ఆరు వైద్య కళాశాలలు, అనుబంధ దంత వైద్య కళాశాలల ప్రిన్సిపల్ లు హాజరయ్యారు. డా. యెల్లాప్ర గడ సుబ్బారావు ఆధునిక జీవరసాయన శాస్త్రానికి పితామహుడిగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు.

కణాలలో శక్తి మూలాన్ని గుర్తించడం, క్యాన్సర్ చికిత్సలో వినియోగించే ఔషధాల అభివృద్ధికి మార్గనిర్దేశం చేయడం, సూక్ష్మజీవ నిరోధక మందుల పరిశోధనకు బాటలు వేయడం వంటి ఆయన కృషి కోట్లాది మందికి ప్రాణరక్షణగా నిలిచింది. పరిశోధనా దినోత్సవంలో భాగంగా అధ్యాపకులు, స్నాతకోత్తర విద్యార్థులు, శిక్షణార్థులు, ఎంబీబీఎస్ విద్యార్థులు నిర్వహించిన ఉత్తమ పరిశోధనలకు పురస్కారాలు ప్రదానం చేశారు.

# పుణ్యక్షేత్రం శ్రీశైల దేవస్థానంలో హుండీల లెక్కింపు..

## -రు. 3.73 కోట్లు హుండీలో బంగారు విదేశీ కరెన్సీ



అమరావతి, జనవరి 12:నంద్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలోని భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవస్థానంలో ఈ రోజు హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టినట్లు కార్య నిర్వాహణాధికారి ఎం శ్రీనివాసరావు తెలిపారు. హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ. 3,72,50,251/- నగదు రాబడిగా లభించిందన్నారు.

ఈ హుండీల రాబడిని భక్తులు గత 21 రోజులలో అనగా డిసెంబర్ గత ఏడాది డిసెంబర్ 22 నుండి ఈ ఏడాది 11 వరకు సమర్పించడం జరిగిందన్నారు. ఈ హుండీలో 158 గ్రాముల 200 మిల్లీగ్రాముల బంగారు, 11 కేజీల 460 గ్రాముల వెండి లభించాయన్నారు. అదేవిధంగా 1570 యుఎస్ఏ డాలర్లు, 180 యు.ఎ.ఇ దిర్హామ్స్, 1- కువైట్ దినార్, 5 - సౌదీరియాల్స్, 17 - సింగపూర్ డాలర్లు, 10 - కెనడా డాలర్లు, 65 - ఇంగ్లాండు ఫౌండ్స్ , 11 - మలేషియా రింగిట్స్, 12510 - ఓమన్ బైసా, 50- ఆస్ట్రేలియా డాలర్లు, 8 -ఈరోస్, 5 - ఐర్లాండ్, 1500 - మయన్మార్, 10,000 - ఫ్రాన్స్ , 50 - ఫిలిప్పీన్, 2000 - వియత్నామ్ మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయన్నారు.

పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగిందన్నారు. ఈ హుండీల లెక్కింపులో కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి సభ్యులు ఎ.వి. రమణ, చిట్టిబొట్ల భరద్వాజ శర్మ, డిప్యూటీ కార్యనిర్వాహణాధికారిణి ఆర్.రమణమ్మ, పలు విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.

## పరిష్కార వేదికకు 241 అర్జీలు

తిరుపతి, జనవరి 12:ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కారం చూపాలని జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇవాళ ఉదయం తిరుపతి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను ఆయన స్వీకరించారు.

గ్రామాల నుంచి వచ్చిన ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందిస్తూ వారి సమస్యలను సావధానంగా విన్నారు. అర్జీలను నిర్లక్ష్యం చేయరాదని, అర్జీదారులు సంతృప్తి చెందేలా స్పష్టమైన పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. పీజీఆర్ఎస్‌లో స్వీకరించిన ప్రతి అర్జీని ఆన్ లైన్ లో నమోదు చేసి రసీదులు అందజేశామని తెలిపారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..

## -రైతులు పకృతి వ్యవసాయంపై దృష్టి కేంద్రీకరించండి
## -ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి



అమరావతి, జనవరి 12:రైతుల సంక్షేమమే పూటను ప్రభుత్వ ధ్యేయమని రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేనని నంద్యాల టిడిపి అధ్యక్షులు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి అన్నారు. ఈ రోజు కర్నూలు జిల్లా ఓర్వకల్ మండల కేంద్రంలో కంది వంట కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించేందుకు ఎమ్మెల్యే హాజరయ్యారు.

ఎమ్మెల్యే వెంట నంద్యాల పార్లమెంట్ ఉపాధ్యక్షులు గోవిందరెడ్డి, ఓర్వకల్ టీడీపీ మండల కన్వీన నాగిరెడ్డి, ఓర్వకల్ మండల టీడీపీ కార్యదర్శి రాంభూపాల్ రెడ్డి, ఓర్వకల్ సహకార సంఘం చైర్మన్ సుధాకర్ రావు. హుసేనాపురం సహకార సంఘం అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి గుట్టపాడుసర్పంచ్ మోహన్ రెడ్డి, ఏవో మధుమతి, ఎంపీడీవో నాగ అనసూయ ఉన్నారు.

ఎమ్మెల్యేకు టిడిపి నాయకులు అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ? రైతుల సంక్షేమం కోసమే ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్న అన్నారు. రైతులకు కంది పంట కోసం ప్రత్యేకంగా కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని వ్యాపారస్తుల దగ్గరికి వెళ్లకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సాహకార కేంద్రాలు రైతులకు ఎంతో ఉపయోగపడుతున్నాయని ఇప్పటికే రైతుల కోసం లోన్లు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని తెలిపారు. వ్యవసాయ అధికారులు రైతుల పంట నమోదును సక్రమంగా చేయాలని కోరారు. ఇప్పటికే పంట నమోదు పూర్తి చేయడం జరిగిందని అన్నారు.

కొనుగోలు కేంద్రాలలో కందులు అమ్మాలనుకునే రైతులు పేర్లను నమోదు చేసుకోవాలని అన్నారు. టీడీపీ నాయకులు, అధికారులు మాట్లాడారు. అనంతరం కందుల కొనుగోలు కేంద్రాన్ని పూజలు చేసి కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు సమావేశానికి మండల టీడీపీ అధ్యక్షుడు నాగిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో తదితర గ్రామాల టీడీపీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

## తపస్ ఆధ్వర్యంలో నల్లగొండలో ఘనంగా వివేకానంద జయంతి

నల్గొండ, జనవరి 12: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు బత్తిని భాస్కర్ గౌడ్ అధ్యక్షతన నల్లగొండ పట్టణంలోని స్థానిక ఎస్‌బీఆర్ గార్డెన్స్ లో స్వామి వివేకానంద 163వ జయంతి ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న నల్లగొండ డీఎస్పీ శివరామిరెడ్డి మాట్లాడుతూ.. యువత చైతన్యవంతులై డ్రగ్స్ కు దూరంగా ఉంటూ దేశ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ప్రధానవక్తగా విచ్చేసిన అన్నదాన సుబ్రమణ్యం మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు ప్రపంచం మొత్తం విరాజిల్లేలా వివేకానందుని బోధనలు అవసరపడ్డాయని, ఆయన స్ఫూర్తితో దేశం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా యువతకు ఆటపాటలు, వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.

ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ సంఘ్ చాలక్ గార్లపాటి వెంకటయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రేణిగుంట్ల రాజశేఖర్, పర్యావరణ్ ప్రముఖ్ నన్నూరి రాంరెడ్డి, పిల్లి రామరాజు, గూడూరు శ్రీనివాస్, అంజిరెడ్డి, మాజీ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అలుగుపల్లి పాపిరెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు, ఇరుగు శ్రీరాములు, నంద్యాల నర్సిరెడ్డి, లతకుమారి, గోపాల్ రెడ్డి, గౌతమి, రమాదేవి, తులసి, మమత, వెంకటరెడ్డి, సంతోష్, విష్ణుమూర్తి, శ్రీనివాస్, వీరేశం, శ్రీనివాస్, మారయ్య, కిషన్, చక్రధర్ పాల్గొన్నారు.

# భవిష్యత్తు నాయకత్వం పంచాయతీలదే... గ్రామ సభ, పంచాయతీల చేతుల్లో ప్రణాళికాధికారం: డాక్టర్ సుకాంత మజుందార్

న్యూఢిల్లీ, జనవరి 12: వికసిత్ భారత్ - గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ ఔర్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) (వీ బీ- జీ రామ్ జీ) చట్టం, 2025 గ్రామీణ భారత ముఖ చిత్రం మార్పులో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని కేంద్ర విద్య, ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ సుకాంత మజుందార్ అన్నారు.

ఈ రోజు న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ, ఈ చట్టం గ్రామీణ కుటుంబాలకు ఒక ఆర్థిక సంవత్సరానికి చట్టబద్ధమైన వేతన ఉపాధి హామీని 125 రోజుల వరకు పెంచుతుందని డాక్టర్ సుకాంత మజుందార్ తెలిపారు. ఈ చట్టం సాధికారత, సమగ్ర వృద్ధి, అభివృద్ధి చర్యల సమన్వయాన్ని, సంతృప్త స్థాయి సేవలను ప్రోత్సహించే లక్ష్యంతో రూపుదిద్దుకుంది. తద్వారా సంపన్నమైన, సుస్థిర, స్వావలంబన గల గ్రామీణ భారతదేశానికి పునాదిని బలోపేతం చేస్తుంది.

భారతదేశ గ్రామీణ ఉపాధి, అభివృద్ధి రంగంలో నిర్ణయాత్మక సంస్కరణకు నాంది పలుకుతూ, పార్లమెంట్ వికసిత్ భారత్ - గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ ఔర్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) చట్టం, 2025 ను ఆమోదించిందని డాక్టర్ మజుం దార్ తెలిపారు. సాధికారత, అభివృద్ధి, ఏకీకరణ, సంతృప్తత అనే సూత్రాలతో ఈ చట్టం గ్రామీణ ఉపాధిని కేవలం ఒక స్వతంత్ర సంక్షేమ కార్యక్రమంగా గాకుండా సమగ్ర అభివృద్ధి సాధనంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ చట్టం గ్రామీణ కుటుంబాల ఆదాయ భద్రతను బలోపేతం చేస్తుందని, పాలన, జవాబుదారీతనం యంత్రాంగాలను ఆధునీకీకరిస్తుందని, వేతన ఉపాధిని నాణ్యమైన, ఉత్పాదక గ్రామీణ ఆస్తుల సృష్టితో అనుసంధానిస్తుందని మంత్రి వివరించారు. తద్వారా సంపన్నమైన, సుస్థిరమైన గ్రామీణ భారతదేశానికి పునాది వేస్తుందని తెలిపారు.

వీ బీ - జీ రామ్ జీ చట్టం గ్రామీణ విద్యా మౌలిక సదుపాయాలను నేరుగా బలోపేతం చేసేందుకు, భౌతిక సౌకర్యాలు, ప్రాథమిక వసతులలో దీర్ఘకాలంగా ఉన్న లోపాలను పూడ్చేందుకు వీలుగా అనేక రకాల పనులకు వీలు కల్పిస్తుందని మంత్రి తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, ప్రయోగశాలలు, ఆట స్థలాలు, ప్రహరీ గోడలు, మరుగుదొడ్లు, వంటశాలల నిర్మాణం, నిర్వహకు సంబంధించిన నిబంధనలు సురక్షితమైన, మరింత క్రియాత్మకమైన, బాలల-స్నేహపూర్వక అభ్యాస వాతావరణాలను సృష్టించడా నికి సహాయపడతాయి.

అదేవిధంగా, అంగన్‌వాడీ భవనాలు, మరుగుదొడ్ల నిర్మాణం, నిర్వహణ గౌరవాన్ని, పరిశుభ్రతను, నిరంతర సేవలను అందించడం ద్వారా బాల్య దశ విద్యా మౌలిక సదుపాయాల పునాదిని బలోపేతం చేస్తాయి.

గ్రామీణ గ్రంథాలయ భవనాలు, శిక్షణ-నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఇందులో చేర్చడం వల్ల అభ్యాస అవకాశాలు పాఠశాల విద్య స్థాయిని దాటి విస్తరిస్తాయని, తద్వారా గ్రామంలోనే విజ్ఞాన వనరులు, వృత్తిపరమైన మార్గాలకు ప్రవేశం కల్పించడం ద్వారా యువత, మహిళలు, వయోజన అభ్యాసకులకు మద్దతు లభిస్తుందని డాక్టర్ మజుందార్ చెప్పారు.

వికసిత్ భారత్ - గ్యారంటీ ఫర్ రోజ్‌గార్, ఆజీవికా మిషన్ (గ్రామీణ్) చట్టం, 2025 ఆమోదం భారత గ్రామీణ ఉపాధి హామీలో ఒక ముఖ్యమైన పునరుద్ధరణకు సంకేతమని మంత్రి స్పష్టం చేశారు. చట్టబద్ధమైన ఉపాధిని 125 రోజులకు పెంచడం ద్వారా, వికేంద్రీకృత, భాగస్వామ్య ప్రణాళికను పొందుపరచడం, జవాబుదారీతనాన్ని బలోపేతం చేయడం, సంబంధిత పథకాల విలీనం, సంతృప్తత-ఆధారిత అభివృద్ధిని సంస్థాగతం చేయడం ద్వారా, ఈ చట్టం గ్రామీణ ఉపాధిని సాధికారత, సమ్మిళిత వృద్ధి, సంపన్నమైన, సుస్థిరమైన గ్రామీణ భారత్ సృష్టికి ఒక వ్యూహాత్మక సాధనంగా తిరిగి స్థానం కల్పిస్తుంది. దీనిని వికసిత్ భారత్ ఏ2047 విజన్‌కు పూర్తి అనుగుణంగా రూపొందించారు.

# గుడివాడలో స్పష్టమైన మార్పు..

## -గుడ్లవల్లేరు మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే రాము
## -రూ.1.06 కోట్లతో గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
## -బహుమతులను అందించిన ఎమ్మెల్యే రాము



అమరావతి, జనవరి 12: రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ పాలన దిగ్విజయంగా ముందుకు సాగుతుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. రోడ్లు, త్రాగునీరు, రైతాంగం ఇలా అనేక వ్యవస్థల్లో గుడివాడలో స్పష్టమైన మార్పు తీసుకొచ్చామని అన్నారు. గుడ్లవల్లేరు మండలంలో ఎమ్మెల్యే వెనిగండ్ల ఈ రోజు విస్తృతంగా పర్యటించారు. ముందుగా రూ. 53 లక్షల సమగ్ర శిక్ష నిధులతో గుడ్లవల్లేరు పంచాయతీ కార్యాలయ సమావేశ మందిర నిర్మాణానికి చిత్రం గ్రామంలో రూ. 34.50 నిధులతో బీటీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే రాము శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... కొత్త సంవత్సరంలో గుడివాడ నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ముఖ్యంగా భావోద్వేగంతో కూడుకున్న సమస్యల పరిష్కారానికి, గ్రామాల్లో, కాలనీల్లో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అందరం కలిసి ఐక్యంగా ముందుకు సాగుతూ గుడివాడ అభివృద్ధి సాధించుకుందాం అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం గుడివాడ అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఎమ్మెల్యే రాము అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవి, కొండలమ్మ దేవస్థాన కమిటీ చైర్మన్ ఈడే మోహన్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ సాయన పుష్పవతి, వల్లభనేని రంగబాబు, చేకూరు జగన్మోహన్రావు, డీసీ చైర్మన్ పాలేటి ఆంజనేయులు, పోలవరపు వెంకటరావు, వెనిగళ్ళ నాగేశ్వరరావు, వల్లూరుపల్లి వెంకటేశ్వరరావు, సూరపనేని వరంధామయ్య, చావరాల బాలాజీ, రాజా, బొల్లా శివ, సాయి, దాసరి మల్లి, సత్యానారాయణ, జనసేన నాయకులు చలంకుర్తి వెంకటేష్, పోలగాని సతీష్, కొడాలి రామరాజు,పామర్తి నత్తిబాబు, తోట మల్లికార్జునరావు, పెన్నేరు రమేష్, కాగిత నరేంద్ర, నరసింహారావు, బెల్లంకొండ ఏడుకొండలు, దివ్య చౌదరి, కల్యాణవపు నవాబు, బుల్ల కింగ్, అబ్దుల్ సత్తార్, బొర్రా ధనకోటి తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు కోట్లకు పైగా రిజిస్ట్రేషన్లతో కొత్త రికార్డును నెలకొల్పిన పరీక్షా పే చర్చ: శ్రీ ధర్మేంద్ర ప్రదాన్

న్యూఢిల్లీ, జనవరి 12:'పరీక్షా పే చర్చ-2026' కు ఇప్పటి వరకు 4 కోట్లకు పైగా రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయని కేంద్ర విద్యా మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ ఈ రోజు వెల్లడించారు. గతేడాది గిన్నిస్ ప్రపంచ రికార్డుగా నిలిచిన 3.56 కోట్ల రిజిస్ట్రేషన్లను ఈ సంవత్సరం అధిగమించామని ఆయన తెలియజేశారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నిర్వహించే వార్షిక చర్చా కార్యక్రమంగా మాత్రమే ఇది పరిమితం కాకుండా.. దేశ యువతకు ఒత్తిడి లేని వాతావరణాన్ని అందించే జాతీయ ఉద్యమంగా పరిణామం చెందిందని ఆయన తెలిపారు.

'పరీక్షా పే చర్చ-2026'లో విద్యార్థులంతా పాల్గొనాలని మంత్రి పిలుపునిచ్చారు. పరీక్షల సమయం సమీపిస్తున్న నేపథ్యంలో.. విశ్వాసం, ఏకాగ్రత, ఆరోగ్యంపై ప్రధానమంత్రి అందించే మాస్టర్‌క్లాస్ ద్వారా ఒత్తిడిని అధిగమించవచ్చని ఆయన వివరించారు.

ప్రధానమంత్రి ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన 'పరీక్షా పే చర్చ' (పీపీసీ) కార్యక్రమం చరిత్రాత్మక విజయాన్ని సాధించింది. 2026 జనవరి 8 నాటికి రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సంఖ్య నాలుగు కోట్లను దాటింది.

ఈ కార్యక్రమానికి పెరుగుతున్న మద్దతును ఈ అపూర్వ స్పందన సూచిస్తుంది. అలాగే సానుకూలమైన, నమ్మకమైన, ఒత్తిడి లేని పరీక్షా విధానాన్ని ప్రోత్సహిస్తూ.. విద్యార్థుల మానసిక ఆరోగ్య సమస్యలను పరిష్కరించడంలో ఈ కార్యక్రమం సాధించిన విజయాన్ని కూడా తెలియజేస్తుంది. దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులను, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను అనుసంధానిస్తూ.. ప్రజా ఉద్యమంగా 'పరీక్షా పే చర్చ' ఉద్భవించిందన్న అంశాన్ని ఈ వైవిధ్యమైన, విస్తృతమైన భాగస్వామ్యం తెలియజేస్తోంది. ఇది వార్షిక చర్చగా మాత్రమే తన పరిధిని పరిమితం చేసుకోకుండా విద్య, ఆరోగ్యం, సమగ్రాభివృద్ధికి సంబంధించిన జాతీయ కార్యక్రమంగా రూపాంతరం చెందింది.

'పరీక్షా పే చర్చ-2026'కు ఆన్లైన్ రిజిస్ట్రేషన్లు 2025 డిసెంబర్ 1న మైగవ్ పోర్టల్లో ప్రారంభమయ్యాయి. విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని పాఠశాల విద్య, అక్షరాస్యతా విభాగం ఈ కార్యక్రమాన్ని ప్రతి ఏటా నిర్వహిస్తోంది. విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్లకు నేరుగా ప్రధానమంత్రితో సంభాషించే వీలు కల్పించే వేదికగా విస్తృత గుర్తింపు పొందింది.

పరీక్షల సమయం సమీపిస్తున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులంతా 'పరీక్ష పే చర్చ'లో పాల్గొని ఒత్తిడిని అధిగమించి.. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేలా ప్రధానమంత్రి మార్గదర్శకత్వం పొందాలని ప్రోత్సహిస్తున్నారు.

# యువత వివేకానందుని స్ఫూర్తితో ఎదగాలి

## -వివేకానంద జయంతి, ఎంవీ కృష్ణారావు శత జయంతి వేడుకలు




అమరావతి, జనవరి 12: వివేకానందుని వ్యక్తిత్వ వికాస ప్రసంగాల స్ఫూర్తితో యువత ఎదగాలని అవనిగడ్డ నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ పిలుపునిచ్చారు. ఈ రోజు అవనిగడ్డ వంతెన సెంటరులో వివేకానంద జయంతి వేడుకలు, ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివేకానంద చిత్రపటానికి వెంకట్రామ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎంవీ కృష్ణారావు విగ్రహానికి నాగాయలంక మండలం తలగడదీవి నుంచి భోగాది బబ్బి, ప్రముఖ హైకోర్ట్ న్యాయవాది బీ.ఎస్. ఎన్.నాయుడు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తలగడదీవి నుంచి భోగాది రాకేష్ భాను, బీవీఎస్ఎన్ మల్లిక్ బాబు, పెద్దబాజీ, భోగాది వెంకటేశ్వరరావు, రామ సురేష్, ఎం.అశోక్ కుమార్, వీ.మనోజ్ కుమార్, బుల్లెట్ బుజ్జి, పేర్ల కోటేశ్వరరావు, బీహెచ్. సాయిబాబు, పద్మజ, నాగిణి, భోగాది గౌతమ్, వీర్నాల టోనీ, జినబత్తిన లక్ష్ముడు, లక్ష్మి సాయి సుజిత్, హేమంత్ నాయుడు, లక్ష్మి సాయి, పార్థివ్ నివాళులు అర్పించారు.

మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం, మండలి అభిమానుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు యాసం చిట్టిబాబు, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, జనసేన పార్టీ కోడూరు మండల నాయకులు రెడ్రౌతు కృష్ణబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, టీడీపీ టౌన్ అధ్యక్షుడు అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, పీఏసీఎస్ చైర్మన్లు యలవర్తి చిన్నా, మాదివాడ రత్నారావు, యర్రంశెట్టి సుబ్బారావు, రాజశేఖరస్వామి దేవస్థానం చైర్మన్ ఘంటసాల రాజమోహనరావు (కన్నయ్య), శ్రీ లంకమ్మ అమ్మవారి ఆలయం చైర్మన్ అన్నపరెడ్డి వెంకటస్వామి, గాంధీ క్షేత్రం ప్రధాన కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మానేపల్లి కోటయ్య, గాంధేయవాది గరికపాటి సీతారామయ్య, ప్రముఖ న్యాయవాది బొప్పన వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్ర శేఖర్, టీసీ అధ్యక్షుడు రేపల్లె రవీంద్ర, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆనువత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, దేవస్థానం డైరెక్టర్లు మత్తి శివపార్వతి, అన్నపరెడ్డి వెంకటేశ్వరమ్మ, మాజీ డైరెక్టర్ విశ్వనాథపల్లి పాప, కూటమి నాయకులు బండే రాఘవ, బచ్చు శ్రీహరి, సిద్ధినేని అశోక్ నాయుడు, కమ్మిలి సాయిభార్గవ, దేగల రాఘవ, మండలి శివప్రసాద్, పిరాటి బలరాం, పులిగడ్డ బాలు శ్రీనివాస్, సిద్ధాబత్తుల హరినాథబాబు, లింగం బాబూరావు, అడపా వెంకటేశ్వరరావు, ముళ్లపూడి శ్రీను, కూరాకుల శివప్రసాద్, ఆకుల సీతామహాలక్ష్మి, బాలమ్మ, గరికపాటి హరిబాబు, చెన్ను గాంధీ, చెన్ను బాబూరావు, పుల్లగోరు రాజేంద్ర, మండలి రామ్మోహన రావు, భోగాది బాలకృష్ణ, గుగ్గిలం శ్యాంకుమార్, బడే సుబ్బారావు, షేక్ మొగల్ మురాద్ బేగ్, బాబావలీ, వాహేదుల్లా, గుడివాక నరహరి, బచ్చు ఆదినారాయణ, దామెర్ల సతీష్, యాసం శ్రీరాములు, మెగావత్ గోపి, మైలా హరిబాబు, కంచర్ల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన రాష్ట్రీయ ఖనిజ్ చింతన్ శిబిరం: జాతీయ కీలక ఖనిజాల కార్యక్రమం, సుస్థిర గనుల తవ్వకంపై సారించిన దృష్టి

న్యూఢిల్లీ, జనవరి 12:గాంధీనగర్, గుజరాత్: 'రాష్ట్రీయ ఖనిజ చింతన్ శిబిరం-2026' ముగిసింది. ఈ కార్యక్రమంలో సుస్థిర మైనింగ్‌ను కొనసాగించడానికి, దేశంలో కీలకమైన ఖనిజాల అవసరాలను తీర్చడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ నిబద్ధతను తెలియజేశాయి. భారతీయ మైనింగ్ రంగాన్ని బలోపేతం చేసే కీలకాంశాలపై చింతనా శిబిరం రెండో రోజు దృష్టి సారించింది. అలాగే జాతీయ కీలక ఖనిజాల కార్యక్రమం, సుస్థిర మైనింగ్ పద్ధతులు, దీర్ఘకాల ఖనిజ భద్రతకు తీసుకోవాల్సిన చర్యల గురించి విస్తృతంగా చర్చించారు. సమన్వయంతో కూడిన, భవిష్యత్తుకు తగిన విధానాల ద్వారా మైనింగ్ విలువ ఆధారిత వ్యవస్థలో దేశీయ సామర్థ్యాలను విస్తరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి సంకల్పాన్ని ఇది ప్రతిబింబిస్తుంది.

ఈ కార్యక్రమంలో జాతీయ కీలక ఖనిజాల కార్యక్రమ విధానాల గురించి గనుల శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ వివేక్ కుమార్ బాజ్‌పాయ్ వివరించారు. పరిశ్రమలు, పరిశోధనా సంస్థల సహకారంతో కీలక ఖనిజాలను గుర్తించడం, వాటిని అన్వేషించడం, వేలానికి సంబంధించిన వ్యూహాలు, దేశీయ మైనింగ్ రంగాన్ని, శుద్ధి సామర్థ్యాలను బలోపేతం చేయడం, విలువ జోడింపును ప్రోత్సహించడం, స్థిరమైన సరఫరా వ్యవస్థలను నిర్మించే చర్యలకు సంబంధించిన కార్యక్రమాల గురించి తెలియజెప్పారు.

వ్యర్థాల నుంచి కీలకమైన ఖనిజాలను సేకరించడం గురించి ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ కంట్రోల్ జనరల్ శ్రీ పంకజ్ కులశ్రేష్ఠ వివరించారు. ఖనిజాల లభ్యతను మెరుగుపరచడానికి అధునాతన సాంకేతికతలను, ద్వితీయ వనరులను ఉపయోగించుకొనే అవకాశాల గురించి తెలియజేశారు. అదే సమయంలో పర్యావరణపరంగా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, పునర్వినియోగ మైనింగ్ పద్ధతులను అవలంబించడంపై చర్చించారు.

గనుల శాఖ కార్యదర్శి శ్రీ పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. జాతీయ వృద్ధిలో మైనింగ్ రంగం అందిస్తున్న సహకారాన్ని పెంపొందించేందుకు సకాలంలో గనుల నిర్వహణ చేపట్టాల్సిన ప్రాధాన్యాన్ని తెలియజేశారు. వేగవంతమైన, జవాబుదారీతనంతో కూడిన ప్రక్రియల అవసరం గురించి, దేశాభివృద్ధి అవసరాలకు అనుగుణంగా.. గనుల కార్యకలాపాలను వేగవంతం చేసేందుకు గనుల మంత్రిత్వ శాఖ తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు.

పంజాబ్ గనుల రంగంలో సాధిస్తున్న పురోగతిని, సామర్థ్యాన్ని ఆ రాష్ట్ర గనుల మంత్రి శ్రీ బరీందర్ కుమార్ గోయల్ వెల్లడించారు. ఈ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ఆధునిక సాంకేతికతలు, సుస్థిర విధానాలు, సమర్థమైన విధాన చర్యలను స్వీకరించాల్సిన అవసరాన్ని తెలియజెప్పారు.

సమగ్రమైన, సుస్థిరమైన అభివృద్ధికి అవసరమైన పునాదిగా మైనింగ్ రంగాన్ని బలోపేతం చేయాల్సిన ప్రాధాన్యాన్ని కేంద్ర బొగ్గు, గనుల మంత్రి శ్రీ జీ కిషన్ రెడ్డి తెలియజేశారు. మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లో డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ నిధులను సమర్థంగా వినియోగించుకోవాలని స్పష్టం చేశారు. అలాగే విస్తృత గనుల మూసివేత ప్రణాళిక అవసరాన్ని, ఖనిజాల బ్లాకులను సకాలంలో వేలం వేయాల్సిన ప్రాధాన్యాన్ని వివరించారు. మైనింగ్ రంగంలో సంస్కరణలను ముందుకు తీసుకెళ్లడంలో రాష్ట్రాలు కీలకంగా వ్యవహరించాలన్నారు. 2047 నాటికి ఆత్మనిర్భర భారత్, వికసిత్ భారత్ సాధించాలనే లక్ష్యానికి అనుగుణంగా బాధ్యతాయుతమైన మైనింగ్‌ను ప్రోత్సహించడంలో, దేశీయంగా మైనింగ్ భద్రతను పెంపొందించడంలో కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందని హామీ ఇచ్చారు.

రెండు రోజుల ఈ సదస్సుకు గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ భూపేంద్ర పటేల్, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జీ కిషన్ రెడ్డి, కేంద్ర జలశక్తి మంత్రి శ్రీ సీఆర్ పాటిల్, కేంద్ర కార్మిక, ఉపాధి, యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ, బీహార్ ఉప ముఖ్యమంత్రి శ్రీ విజయ్ కుమార్ సిన్హా, రాష్ట్రాల మంత్రు లు, గనుల మంత్రిత్వ శాఖకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ఎనిమిదికి పైగా రాష్ట్రాలకు చెందిన గనుల శాఖ మంత్రులు, ఉన్నతాధికారులు ఈ చర్చల్లో పాల్గొన్నారు. ఇది మైనింగ్ రంగంలో సంస్కరణలను ముందుకు తీసుకెళ్లడంలో సహకార సమాఖ్య స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది.

# ప్రపంచంలో అత్యంత వేగంగా పెరుగుతున్న అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ : ప్రధాని

న్యూఢిల్లీ, జనవరి 12:గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో కచ్, సౌరాష్ట్ర ప్రాంతాల కోసం ఏర్పాటు చేసిన వైబ్రెంట్ గుజరాత్ ప్రాంతీయ సదస్సును ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి శ్రీ మోదీ మాట్లాడుతూ, 2026 ప్రారంభం తర్వాత తాను మొదటిసారి గుజరాత్‌కు వచ్చానని పేర్కొన్నారు. ఈ రోజు ఉదయం తాను సోమనాథుని దివ్య దర్శనం చేసుకున్నానని, ఇప్పుడు రాజ్‌కోట్‌లో జరుగుతున్న ఈ గొప్ప కార్యక్రమంలో పాల్గొంటున్నానని ఆయన అన్నారు. "వికాస్ భీ, విరాసత్ భీ" (అభివృద్ధి - వారసత్వం) మంత్రం ప్రతిచోటా ప్రతిధ్వనిస్తోందని ఆయన అన్నారు. వైబ్రెంట్ గుజరాత్ ప్రాంతీయ సదస్సుకు దేశం నలుమూలల నుంచి, ప్రపంచంలోని ఇతర ప్రాంతాల వచ్చిన అందరికీ ప్రధానమంత్రి స్వాగతం పలికారు. శుభాకాంక్షలు తెలిపారు.

వైబ్రెంట్ గుజరాత్ సదస్సు వేదిక ఎప్పుడు సిద్ధమైనా, తాను దానిని కేవలం ఒక సదస్సుగా చూడడం లేదని, 21వ శతాబ్దపు ఆధునిక భారతదేశ ప్రయాణంగా చూస్తున్నానని శ్రీ మోదీ అన్నారు. ఇది ఒక కలగా మొదలై, ఇప్పుడు చెక్కుచెదరని విశ్వాసానికి చేరుకుందని ఆయన అభిప్రాయపడ్డారు. రెండు దశాబ్దాలలో, వైబ్రెంట్ గుజరాత్ ప్రయాణం ప్రపంచ ప్రమాణంగా మారిందని, ఇప్పటి వరకు పది సదస్సులు జరిగాయని, ప్రతి ఒక్కటి సదస్సు గుర్తింపును, పాత్రను బలోపేతం చేసిందని ఆయన చెప్పారు.

వైబ్రెంట్ గుజరాత్ సదస్సు దార్శనికతతో తనకు మొదటిరోజు నుంచే అనుబంధం ఏర్పడిందని, ప్రారంభ దశలో గుజరాత్‌లో ఉన్న సామర్థ్యాన్ని ప్రపంచానికి తెలియజేయడం, ప్రజలను ఆహ్వానించడం, పెట్టుబడులు పెట్టేలా చేసి భారత్‌కే కాకుండా ప్రపంచ పెట్టుబడిదారులకు కూడా లాభం చేకూర్చడం లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన గుర్తు చేశారు. నేడు ఈ సదస్సు పెట్టుబడులకే పరిమితం కాకుండా, ప్రపంచ వృద్ధి, అంతర్జాతీయ సహకారం భాగస్వామ్యానికి ఒక వేదికగా మారిందని ఆయన స్పష్టం చేశారు. సంవత్సరాలుగా ప్రపంచ భాగస్వాముల సంఖ్య నిరంతరం పెరుగుతోందని, ఈ సదస్సు సమ్మిళితానికి ఒక ప్రధాన ఉదాహరణగా నిలిచిందని ప్రధాన మంత్రి తెలిపారు. కార్పొరేట్ సమూహాలు, సహకార సంఘాలు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలు (ఎంఎస్ఎంఈలు), స్టార్టప్‌లు, బహుళపాక్షిక, ద్వైపాక్షిక సంస్థలు, అలాగే అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు ఇక్కడ ఒక వేదికపై చేరి చర్చలు, సంభాషణలలో పాల్గొని గుజరాత్ అభివృద్ధిలో భుజం భుజం కలిపి నడుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

గత రెండు దశాబ్దాలుగా, వైబ్రెంట్ గుజరాత్ సదస్సు స్థిరంగా ఏదో ఒక కొత్త, ప్రత్యేకమైన అంశాన్ని పరిచయం చేస్తోందని, ఈ వైబ్రెంట్ గుజరాత్ ప్రాంతీయ సదస్సు కూడా ఈ సంప్రదాయానికి మరో ఉదాహరణ అని ప్రధానమంత్రి అన్నారు. గుజరాత్‌లోని వివిధ ప్రాంతాలలో వినియోగంలోకి రాని సామర్థ్యాన్ని నిర్వహణగా మార్చడం ఈ ప్రాంతీయ సదస్సు ప్రధాన లక్ష్యమని ఆయన ప్రముఖంగా తెలిపారు. కొన్ని ప్రాంతాలలో తీరప్రాంత బలం ఉందని, మరి కొన్ని ప్రాంతాలలో పెద్ద గిరిజన ప్రాంతం ఉందని, కొన్నింటిలో పారిశ్రామిక సముదాయాల పెద్ద వ్యవస్థ ఉందని, ఇంకొన్ని ప్రాంతాలలో వ్యవసాయం, పశుపోషణకు సంబంధించిన గొప్ప సంప్రదాయం ఉందని శ్రీ మోదీ పేర్కొన్నారు. గుజరాత్‌లోని ప్రతి ప్రాంతానికీ తనదైన బలం ఉందని, ఈ ప్రాంతీయ సదస్సు ఆ ప్రాంతీయ అవకాశాలపై దృష్టి సారించి ముందుకు సాగుతోందని ఆయన ఉద్ఘాటించారు.

21వ శతాబ్దంలో పావు వంతు కాలం గడిచిపోయిందని, ఇటీవలి సంవత్సరాలలో భారతదేశం వేగవంతమైన పురోగతిని సాధించిందని, ఇందులో గుజరాత్, దాని ప్రజలూ ప్రధాన పాత్ర పోషించారని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారే దిశగా భారత్ పయని స్తోందని, భారతదేశంపై ప్రపంచ అంచనాలు నిరంతరం పెరుగుతున్నట్టు గణాంకాలు స్పష్టంగా సూచిస్తున్నాయని ఆయన అన్నారు. భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థ అని, ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉందని, వ్యవసాయ ఉత్పత్తి కొత్త రికార్డులను సాధిస్తోందని, పాల ఉత్పత్తిలో భారత్ అగ్రస్థానంలో ఉందని, జనరిక్ ఔషధాల ఉత్పత్తిలో నంబర్ వన్‌గా ఉందని, ప్రపంచంలోనే అత్యధికంగా టీకాలను ఉత్పత్తి చేసే దేశంగా ఉందని శ్రీ మోదీ ఉద్ఘాటించారు.

భారతదేశ వృద్ధికి సంబంధించిన వాస్తవ పత్రం (ఫ్యాక్ట్ షీట్) 'సంస్కరణ, నిర్వహణ, మార్పు మంత్రం విజయ గాథ" అని శ్రీ మోదీ స్పష్టం చేశారు. గత 11 సంవత్సరాలలో మొబైల్ డేటా లో ప్రపంచంలోనే భారత్ అతిపెద్ద వినియోగదారుగా మారిందని, యూపీఐ ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుత కాల నంబర్ వన్ -టైమ్ డిజిటల్ లావాదేవీల వేదికగా ఉద్భవించిందని ఆయన తెలిపారు. గతంలో పది మొబైల్ ఫోన్లలో తొమ్మిది దిగుమతి అవుతుం దేవని, కానీ నేడు భారత్ ప్రపంచంలో రెండవ అతిపెద్ద మొబైల్ ఫోన్ ఉత్పత్తిదారుగా ఉందని ఆయన పునరుద్ఘాటించారు. భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థను కలిగి ఉందని, సౌర విద్యుత్ ఉత్పత్తిలో మూడు అగ్రగామి దేశాలలో ఒకటిగా ఉందని, మూడవ అతి పెద్ద విమానయాన మార్కెట్‌గా ఉందని, ప్రపంచవ్యాప్తంగా మూడు అగ్రగామి మెట్రో నెట్‌వర్క్‌లలో ఒకదాన్ని కలిగి ఉందని ప్రధాన మంత్రి వివరించారు.

ఈరోజు ప్రపంచంలోని ప్రతి నిపుణుడు, సంస్థలు భారత్ పై విశ్వాసంతో ఉన్నాయని ప్రధాన మంత్రి అన్నారు. ఐఎంఎఫ్ భారత్ ను ప్రపంచ వృద్ధి చోదకంగా అభివర్ణించిందని, ఎస్ అండ్ పీ పద్దెనిమిది సంవత్సరాల తర్వాత భారతదేశ రేటింగ్‌ను పెంచిందని, ఫిచ్ రేటింగ్స్ భారత స్థూల స్థిరత్వం, ఆర్థిక విశ్వసనీయతను ప్రశంసించాయని ప్రధానమంత్రి పేర్కొన్నారు. తీవ్రమైన ప్రపంచ అనిశ్చితి మధ్య కూడా అసాధారణమైన సుస్థిరత్వాన్ని కలిగి ఉన్నందునే ప్రపంచవ్యాప్తంగా భారత్ పై నమ్మకం పెరుగుతోందని ఆయన అన్నారు. భారతదేశంలో రాజకీయ స్థిరత్వం, విధానాల కొనసాగింపు, పెరుగుతున్న కొనుగోలు శక్తితో కొత్త మధ్యతరగతి విస్తరణ కారణంగా భారత్ అపరిమిత అవకాశాలు కలిగిన దేశంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. "ఇదే సమయం. ఇదే సరైన సమయం" అని ఎర్రకోట నుంచి తాను చెప్పిన మాటలను గుర్తు చేస్తూ, దేశంలోని, ప్రపంచంలోని ప్రతి పెట్టుబడిదారుడికి భారతదేశ అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి ఇదే నిజంగా సరైన సమయమని శ్రీ మోదీ ఉద్ఘాటించారు. వైబ్రెంట్ గుజరాత్ ప్రాంతీయ సదస్సు కూడా పెట్టుబడిదారులందరికీ "సౌరాష్ట్ర-కచ్ ప్రాంతంలో పెట్టుబడి పెట్టడానికి, ఇదే సమయం, ఇదే సరైన సమయం'' అనే సందేశాన్ని అందిస్తోందని ఆయన పేర్కొన్నారు.

గుజరాత్ లోని సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాలు సవాళ్లు ఎంత పెద్దవైనా, నిజాయితీగా కష్టపడి కృషి చేస్తే విజయం ఖాయమని నేర్పే ప్రాంతాలని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. ఈ శతాబ్దం ప్రారంభంలో తీవ్రమైన భూకంపంతో అతలాకుతలమైన కచ్ ఇదేనని, సంవత్సరాల తరబడి కరవుతో బాధపడిన సౌరాష్ట్ర ఇదేనని, అక్కడ తల్లులు, అక్కాచెల్లెళ్ళు తాగునీటి కోసం చాలా కిలోమీటర్లు నడవాల్సి వచ్చేదని, విద్యుత్ అనిశ్చితంగా ఉండేదని, ఇబ్బందులు ప్రతిచోటా ఉండేవని ఆయన గుర్తు చేసుకున్నారు. ఆ కాలం నాటి కథలను నేటి 20-25 సంవత్సరాల యువత కేవలం విన్నారని, ఆ రోజుల్లో కచ్ లేదా సౌరాష్ట్రలో ఎక్కువ కాలం ఉండడానికి ప్రజలు ఇష్టపడేవారు కాదని, ఆ పరిస్థితులు ఎప్పటికీ మారవనిపించేదని ఆయన అన్నారు. అయితే, కాలం మారుతుందనడానికి చరిత్రే సాక్ష్యం అని, నిజంగానే మారుతుందని, సౌరాష్ట్ర, కచ్ ప్రజలు తమ కృషి ద్వారా తమ రాతను తామే మార్చుకున్నారని ఆయన ఉద్ఘాటించారు.

సౌరాష్ట్ర కచ్ నేడు కేవలం అవకాశాల ప్రాంతాలు మాత్రమే కాదు, భారతదేశ వృద్ధికి ప్రాధాన్య ప్రాంతాలుగా మారాయని శ్రీ మోదీ ప్రముఖంగా పేర్కొన్నారు. ఈ ప్రాంతాలు ఆత్మనిర్భర్ భారత్ ప్రచారాన్ని నడిపిస్తున్న ప్రధాన కేంద్రాలుగా భారతదేశాన్ని ప్రపంచ తయారీ కేంద్రంగా చేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని, ఈ పాత్ర మార్కెట్ ఆధారితంగా ఉండటంతో, పెట్టుబడిదారుల నమ్మకాన్ని కూడా పెంచుతోందని అన్నారు.

ఒక్క రాజ్‌కోట్‌లోనే 2.5 లక్షలకు పైగా ఎంఎస్ఎంఈలు ఉన్నాయని, వాటిలోని వివిధ పారిశ్రామిక క్లస్టర్‌లలో స్క్రూడ్రైవర్‌ల నుంచి ఆటో విడిభాగాలు, యంత్ర పరికరాలు లగ్జరీ కార్ లైనర్‌లు, విమానాలు, యుద్ధ విమానాలు, రాకెట్ భాగాల వరకు అన్నీ తయారవుతాయని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ఈ ప్రాంతం తక్కువ వ్యయంతో తయారీ నుంచి అధిక కచ్చితత్వం, అధిక సాంకేతికత కలిగిన తయారీ వరకు మొత్తం విలువ శ్రేణికి మద్దతు ఇస్తుందని ఆయన చెప్పారు. ఇక్కడి నగల పరిశ్రమ స్థాయిలోనూ, ,నైపుణ్యం లోనూ, అనుసంధానం లోనూ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిందని తెలిపారు.

ప్రపంచంలోనే అతిపెద్ద ఓడలను విడగొట్టే స్థలం అలంగ్‌లో ఉందని, ఇక్కడ ప్రపంచంలోని ఓడలలో మూడింట ఒక వంతు పునరుపయోగం అవుతోందని, ఇది చక్రభ్రమణ ఆర్థిక వ్యవస్థలో భారత నాయకత్వానికి నిదర్శనమని ప్రధానమంత్రి తెలిపారు. భారత్ అతిపెద్ద టైల్స్ తయారీదారులలో ఒకటిగా ఉందని, ఇందులో మోర్బీ జిల్లా ప్రధాన పాత్ర పోషిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఇక్కడ తయారయ్యే టైల్స్ అంతర్జాతీయ ప్రమాణాలతో తక్కువ ధరకే లభిస్తాయని చెప్పారు. మోర్బీ, జామ్‌నగర్, రాజ్‌కోట్ కలిసి ఒక త్రిభుజాన్ని ఏర్పరుస్తాయని, అది "మినీ జపాన్" అవుతుందని ఒకప్పుడు తాను ఊహించానని శ్రీ మోదీ గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో తన ప్రకటనను చాలా ఎగతాళి చేశారని, అయితే నేడు ఆ దార్శనికత వాస్తవరూపం దాల్చడం స్వయంగా చూస్తున్నానని ఆయన అన్నారు.

ఆధునిక తయారీకి ప్రధాన కేంద్రంగా ఎదుగుతున్న ధోలేరా ప్రత్యేక పెట్టుబడి ప్రాంతం పట్ల గర్వం వ్యక్తం చేస్తూ, భారత మొదటి సెమీ కండక్టర్ ఫ్యాబ్రికేషన్ కేంద్రం ధోలేరాలో ఏర్పాటు అవుతోందని, ఇది భవిష్యత్తు సాంకేతికతలలో ఈ ప్రాంతానికి ముందస్తు ప్రయోజనాన్ని ఇస్తుందని శ్రీ మోదీ తెలిపారు. అనువైన మౌలిక సదుపాయాలు, అవసరమైన విధానం, దీర్ఘకాల ప్రణాళికతో పెట్టుబడులు పెట్టేందుకు ఈ ప్రాంతం పూర్తి సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు.

సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాలు భారత హరిత వృద్ధి, హరిత చలనశీలత, ఇంధన భద్రతకు ప్రధాన కేంద్రాలుగా ఎదుగుతున్నాయని శ్రీ మోదీ అన్నారు. కచ్‌లో 30 గిగావాట్ల సామర్థ్యం గల పునరుత్పాదక ఇంధన పార్కును అభివృద్ధి చేస్తున్నారని, ఇది ప్రపంచంలోనే అతిపెద్ద హైబ్రిడ్ ఇంధన పార్కు అవుతుందని, పారిస్ నగరం లోని పార్కు కంటే ఐదు రెట్లు పెద్దదని ఆయన తెలిపారు. ఈ ప్రాంతంలో స్వచ్ఛ ఇంధనం, కేవలం నిబద్ధత మాత్రమే కాదని, ఒక వాణిజ్య స్థాయి వాస్తవం అని ఆయన ఉద్ఘాటించారు. కచ్, జామ్‌నగర్ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ప్రధాన కేంద్రాలు అవుతున్నాయని ప్రధానమంత్రి పేర్కొన్నారు. పునరుత్పాదక ఇంధనంతో పాటు గ్రిడ్ స్థిరత్వం, విశ్వసనీయత కోసం కచ్‌లో ఒక భారీ బ్యాటరీ ఇంధన శక్తి నిల్వ వ్యవస్థ కూడా సిద్ధమవుతోందని తెలిపారు.

సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాల మరో గొప్ప శక్తి వాటి ప్రపంచ స్థాయి ఓడరేవుల పై ఉందని, వీటి ద్వారా భారత్ నుంచి ఎగుమతులు జరుగుతున్నాయని ప్రధాన మంత్రి చెప్పారు. పిపావావ్, ముంద్రా ఓడరేవులు ఆటోమొబైల్ ఎగుమతులకు ప్రధాన కేంద్రాలుగా మారాయని, గత సంవత్సరం గుజరాత్ ఓడరేవుల నుంచి దాదాపు 1.75 లక్షల వాహనాలు ఎగుమతి అయ్యాయని ఆయన పేర్కొన్నారు. రవాణా కు మించి, ఓడరేవు ఆధారిత అభివృద్ధి లోని ప్రతి అంశంలోనూ అంతులేని పెట్టుబడి అవకాశాలు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాల అభివృద్ధి, పెట్టుబడిదారులకు బలమైన మద్దతు వ్యవస్థతో మత్స్య రంగానికి గుజరాత్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని శ్రీ మోదీ తెలిపారు.

"మౌలిక సదుపాయాలతో పాటు, పరిశ్రమకు సిద్ధంగా ఉండే శ్రామిక శక్తి నేడు అతిపెద్ద అవసరం" అని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. ఈ విషయంలో గుజరాత్ రాష్ట్రం పెట్టుబడిదారులకు పూర్తి భరోసా కల్పిస్తుందని ఆయన తెలిపారు. విద్య, నైపుణ్యాభివృద్ధికి గుజరాత్‌లో ఒక అంతర్జాతీయ సానుకూల వ్యవస్థ ఉందని ఆయన చెప్పారు. కౌశల్య స్కిల్ యూనివర్సిటీ ఆస్ట్రేలియా, సింగపూర్‌లకు చెందిన విశ్వవిద్యాలయాల సహకారంతో భవిష్యత్తుకు అవసరమయ్యే నైపుణ్యాలతో యువతను సిద్ధం చేస్తోందని ఆయన తెలిపారు. నేషనల్ డిఫెన్స్ యూనివర్సిటీ భారత మొట్టమొదటి జాతీయ స్థాయి రక్షణ విశ్వవిద్యాలయం అని ఆయన పేర్కొన్నారు. గతిశక్తి విశ్వవిద్యాలయం రహదారి, రైల్వే, వాయు, జలమార్గాలు, రవాణా రంగాల కోసం నైపుణ్యం కలిగిన శ్రామికశక్తిని సిద్ధం చేస్తుందని తెలిపారు. గుజరాత్‌లో పెట్టుబడులకు హామీతో కూడిన ప్రతిభావంతుల లభ్యత కూడా ఉంటుందని ఉద్ఘాటించారు. భారతదేశంలో అనేక విదేశీ విశ్వవిద్యాలయాలు అవకాశాల కోసం చూస్తున్నాయని, వాటికి గుజరాత్ ప్రాధాన్య గమ్యస్థానంగా మారుతోందని ఆయన అన్నారు. ఇప్పటికే రెండు ప్రధాన ఆస్ట్రేలియా విశ్వవిద్యాలయాలు రాష్ట్రంలో క్యాంపస్‌లను ప్రారంభించాయని, భవిష్యత్తులో మరిన్ని రానున్నాయని ఆయన తెలిపారు.

గుజరాత్ ప్రకృతి, సాహసం, సంస్కృతి, వారసత్వంతో ఒక సంపూర్ణ పర్యాటక అనుభూతిని కలిగిస్తుందని ప్రధాన మంత్రి ప్రత్యేకంగా పేర్కొన్నారు. భారతదేశ 4,500 సంవత్సరాల పురాతన సముద్రయాన వారసత్వానికి ప్రతీకగా నిలుస్తున్న లోథాల్, ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన మానవ నిర్మిత డాక్‌యార్డ్‌కు నిలయంగా ఉందని, ఇక్కడ నేషనల్ మారిటైమ్ హెరిటేజ్ కాంప్లెక్స్ అభివృద్ధి చెందుతోందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం కచ్‌లో రణ్ ఉత్సవ్ జరుపుకుంటున్నారని, అక్కడి టెంట్ సిటీ ఒక ప్రత్యేకమైన అనుభూతిని అందిస్తుందని ఆయన అన్నారు. ఆసియా సింహాలను చూసే అసమానమైన అనుభవం కోసం వన్యప్రాణి ప్రియులు గిర్ అడవిని సందర్శించవచ్చని, ఇది ఏటా తొమ్మిది లక్షల మందికి పైగా పర్యాటకులను ఆకర్షిస్తుందని ఆయన తెలిపారు. సముద్రాన్ని ప్రేమించే వారు బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేట్ పొందిన శివరాజ్‌పూర్ బీచ్‌తో పాటు, బీచ్ పర్యాటకానికి అపారమైన అవకాశాలను కల్పించే మాండవి, సోమనాథ్, ద్వారకలను ఆస్వాదించవచ్చని ఆయన అన్నారు. సమీపంలోని డయ్యూ వాటర్ స్పోర్ట్స్ బీచ్ గేమ్‌లకు ప్రధాన గమ్యస్థానంగా మారుతోందని కూడా ఆయన తెలియచేశారు.

సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాలు శక్తి, అవకాశాలతో నిండి ఉన్నాయని, వాటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పెట్టుబడిదారులను శ్రీ మోదీ కోరారు. సౌరాష్ట్ర, కచ్‌లో పెట్టే ప్రతీ పెట్టుబడి గుజరాత్ అభివృద్ధికి, దేశ ప్రగతికి ఊతమిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

నేటి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలనే లక్ష్యం దిశగా వేగంగా పనిచేస్తోందని, ఈ ప్రయాణంలో సంస్కరణల ప్రక్రియ (రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్) ప్రధాన పాత్ర పోషిస్తోందని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. ఈ రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్ ప్రతి రంగంలోనూ తదుపరి తరం సంస్కరణలకు సంకేతమని ఆయన వివరించారు. ఇటీవల అమలు చేసిన తదుపరి తరం జీఎస్టీ సంస్కరణలు అన్ని రంగాలపై సానుకూల ప్రభావం చూపాయని, ముఖ్యంగా ఎంఎస్ఎంఈలకు ప్రయోజనం చేకూర్చాయని ఆయన ఉదహరించారు. భీమా రంగంలో 100 శాతం ఎఫ్‌డిఐని అనుమతించడం ద్వారా భారత్ ఒక పెద్ద సంస్కరణను చేపట్టిందని, ఇది పౌరులకు సార్వత్రిక బీమా కవరేజీని అందించే ప్రచారాన్ని వేగవంతం చేస్తుందని ఆయన తెలిపారు. దాదాపు ఆరు దశాబ్దాల తర్వాత, ఆధునికీకరించిన ఆదాయ పన్ను చట్టం వల్ల లక్షలాది మంది పన్ను చెల్లింపుదారులు ప్రయోజనం పొందుతున్నారని ఆయన పేర్కొన్నారు. భారతదేశం చారిత్రాత్మక కార్మిక సంస్కరణలను కూడా అమలు చేసిందని, వేతనాలు, సామాజిక భద్రత, పరిశ్రమకు ఏకీకృత వ్యవస్థను అందించిందని, తద్వారా కార్మికులు,పరిశ్రమలు రెండింటికీ ప్రయోజనం చేకూరుస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# ప్రజల సంక్షేమమే నా ధ్యేయం

## -ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



ముధోల్, జనవరి 12: ముధోల్, నియోజకవర్గ ప్రజల సంక్షేమమే నా ధ్యేయమని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పేర్కొన్నారు. మండలంలోని మచ్కల్ గ్రామంలో రూ.10 లక్షల నిధులతో గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు తమ పొలాలకు అన్ని కాలాలలో సులభంగా వెళ్లేందుకు వ్యవసాయ రోడ్డు సౌకర్యంగా ఉండాలని, వ్యవసాయానికి అవసరమైన మౌలిక వసతులు మెరుగుపరచడవే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

ఈ రోడ్డు నిర్మాణంతో వర్షాకాల ంలో ఎదురయ్యే ఇబ్బందులు తొలగి, పంటల రవాణా మరింత సులభం కానుందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కోరి పోతన్న, తాటివార్ రమేష్, మాజీ జెడ్పీటీసీ నర్సాగౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, రైతులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే వేముల



చిట్యాల, జనవరి 12: కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరించండి.. మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడిపిస్తా అని నకిరేకల్ శాసనసభ్యుడు వేముల వీరేశం అన్నారు.

ఈ రోజు చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోగల వెంకటాపురం ఆరవ వార్డులో పర్యటించి వార్డుకు సంబంధించిన పలు సమస్యలను తెలుసుకొని అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కారం చేస్తూ కాలనీవాసులతో మాట్లాడుతూ పర్యటన సాగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ? రానున్న రోజుల్లో చిట్యాల మున్సిపాలిటీకి జరిగే మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డులలో కాంగ్రెస్ పార్టీనీ గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.

# శ్రీ రామేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

కర్నూలు, జనవరి 12: కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం కాల్వబుగ్గలో వెలసిన శ్రీ బుగ్గ రామేశ్వర స్వామికి అమ్మవార్లకు తెలంగాణ హైకోర్టు జడ్జ్ ప్రవీణ్ కుమార్ స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ రోజు తెలంగాణ హైకోర్టు జడ్జి కాల్వబుగ్గకు రావడంతో ఆయనకు కరోబుగ్గ కార్యనిర్వాహణాధికారి మద్దిలేటి ఆధ్వర్యంలో అర్చకులు లక్ష్మీనారాయణ శర్మ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. జడ్జి వెంట ఓర్వకల్ తాసిల్దార్ విద్యాసాగర్ ఉన్నారు. ఆయనకు అర్చకులు విశిష్టతను గురించి వివరించారు. అనంతరం స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవార్లకు కుంకుమార్చన నిర్వహించారు. పండితులు జడ్జి దంపతులకు దేవాదాయ శాఖ ఆచరణ ప్రకారం ఆశీర్వదించారు. శ్రీ బుగ్గ రామేశ్వర స్వామిని దర్శించుకోవడం, ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనందంగా ఉందని జడ్జి తెలిపారు.

# ప్రజా సహకారం తప్పనిసరి

అమరావతి, జనవరి 12: స్వచ్ఛ కృష్ణ - స్వచ్ఛ మన గ్రామం కార్యక్రమాల నిర్వహణలో ప్రజా భాగస్వామ్యం ఎంతో అవసరమని కృష్ణా జిల్లా పంచాయతీ అధికారి ణి డాక్టర్ జె.అరుణ అన్నారు.

కృష్ణా జిల్లాలోని పలు గ్రామాల్లో ఆమె పర్యటించి స్వచ్ఛతలో- మే ము సైతం అనే కార్యక్రమాన్ని తొలి సంతకం చేసి ఆమె ప్రారం భిం చారు.

ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ. ప్రతి పౌరుడు పరిసరాల పరిశుభ్రత పట్ల బాధ్యతగా మెలుగుతూ పలువురికి ఆదర్శంగా నిలవాల్సిన ఆవశ్యకతను అని వివరించారు. ప్రతి ఒక్కరూ డీపీఓతో కలిసి స్వచ్ఛతలో మేము సైతం అంటూ గోడపై సంతకాలు చేసి ప్రతిజ్ఞ చేశారు.

ఈ కార్యక్రమంలో డివిజనల్ డెవలప్ మెంట్ అధికారి పి.రాజేష్, ఎంపీ డీవో బండి ప్రవీణ, గ్రామ పంచాయతీ సచివాలయ కార్య దర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 1న వరల్డ్ జూనియర్ 10కే రన్



హైదరాబాద్, జనవరి 12:వరల్డ్ జూనియర్ 10కే రన్(10ఐ తీబీని)కు హైదరాబాద్ ఆతిథ్యమిస్తోంది. వచ్చే నెల 1వ తేదీన గచ్చిబౌలి స్టేడియంలో ఈ రన్‌ను నిర్వహిస్తున్నారు. గచ్చిబౌలిలోని బొటానికల్ గార్డెన్స్‌లో ఆసియా క్రీడల మెడలిస్ట్, ప్రముఖ అథ్లెట్ అగసర నందిని ఈ రన్ పోస్టర్‌ను ఆవిష్కరించింది.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో తొలిసారి పిల్లల కోసం ఈ టైల్ రన్‌ను నిర్వహిస్తుండడం గొప్ప విషయమన్నారు. పిల్లలకు బాల్యం నుంచే క్రీడలపై ఆసక్తి, ఫిట్‌నెస్(టతిబినివబబ)పై శ్రద్ధ కలిగించడానికి ఇలాంటి రన్‌లు బాగా ఉపయోగపడతాయని చెప్పారు. ఈ రన్‌లో తల్లిదండ్రులు తమ పిల్లలను భాగస్వాములను చేయాలని కోరారు. అనంతరం రన్‌ను నిర్వహిస్తున్న స్పాట్‌ఆన్ సంస్థ సీఈఓ రోహిత్ మిశ్రా మాట్లాడుతూ.. అండర్-3 నుంచి అండర్-18 వయసు మధ్య పిల్లలు ఈ రన్‌లో పాల్గొనవచ్చునని తెలిపారు.

గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియం(ఃజీశ్రీజీఎనీణతి ాబిజీటతిబీఎ) వద్ద ఈ రన్‌ను నిర్వహిస్తున్నామని, ఇందులో 84 ప్రైజ్ కేటగిరీలు ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో బొటానికల్ గార్డెన్స్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చల్లా భరత్ రెడ్డి, రన్ క్యూరేటర్ రుచి శర్మ తదితరులు పాల్గొన్నారు. మీరు, రియాన్, సిల్వర్ ఓక్స్, ఢిల్లి పబ్లిక్ స్కూల్స్ కొల్లూరు, పటాన్‌చెరువ్, అక్షర ఇంటర్నేషనల్ స్కూల్స్‌తో పాటు పలువురు విద్యార్థులు ఈ రన్‌లో పాల్గొంటున్నారు. ఆసక్తి గల వారు ఈ నెంబర్లకు 97848 37056, 97040 26666 ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు.

# రోడ్లపై ఆహారాన్ని వేసి కోతుల ప్రాణాలు తీయొద్దు : ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

మెదక్, జనవరి 12:నర్సాపూర్ అటవీ ప్రాంతంలోని కోతుల ప్రాణాలు అలాగే అడవి గుండా ప్రయాణించే ప్రయాణికుల ప్రాణాలను కాపాడడానికే కోతుల ఆహార సేకరణ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి వెల్లడించారు. సోమవారం సర్సాపూర్ అటవీ ప్రాంతంలోని అర్బన్ పార్క్ సమీపంలో ఊన్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోతుల ఆహార సేకరణ కేంద్రాన్ని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. నర్సాపూర్ అటవీ ప్రాంతం గుండా రోడ్డు మార్గం సుమారు 12 కిలోమీటర్లు ఉందని, అందులో చాలా కోతులు ఉన్నాయన్నారు. కోతులను మనం ఆంజనేయస్వామిగా కొలుస్తామని, అలాంటి కోతులు చనిపోతుంటే చాలా బాధగా ఉంటుందని తెలిపారు. కోతులకు ఆహారం దొరకక రోడ్డపైకి రావడం జరుగుతుందని, దీంతో కోతులు, ప్రయాణికులు మృత్యువాత పడాల్సి వస్తుందన్నారు. అందుకే ఎవరికి ప్రాణ నష్టం లేకుండా ఉండడానికి ఊన్ హాండ్స్ ఫౌండేషన్ వారు కోతుల ఆహార సేకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తుచేశారు.

సిబ్బంది అడవి లోపలికి వెళ్లి కోతులకు ఆహారాన్నిఇస్తారు..

కోతులకు ఆహారాన్ని రోడ్డుపైన వేయకుండా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆహార సేకరణ కేంద్రంలో వేయాలని సూచించారు. రోడ్లపైన ఆహారాన్ని వేసి వాటి ప్రాణాలను తీయవద్దని, ఆహార సేకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని గతంలో మాధవానంద సరస్వతి చెప్పడం జరిగిందని గుర్తుచేశారు. కావున నేడు అటవి శాఖ, ఊన్ హాండ్స్ ఫౌండేషన్ వారు ముందుకు వచ్చి ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు అభినందనలు తెలిపారు. ఈ కేంద్రంలో ఆహారాన్నిఅందజేస్తే అక్కడి సిబ్బంది అడవి లోపలికి వెళ్లి కోతులకు ఆహారాన్ని అందజేస్తారని తెలిపారు.

గతంలో ఓ ఫౌండేషన్ ద్వారా జంతువులు నీరు త్రాగడానికి చిన్న ట్యాంకులు ఏర్పాటు చేయించామని గుర్తుచేశారు. అలాగే అడవిలో పండ్ల చెట్లను నాటితే కోతులకు అడవిలోనే ఆహారం దొరుకుతుందని సూచించారు. ఇందుకు గాను మా వంతు సంపూర్ణ సహకారం ఉంటుందని వెల్లడించారు. కోతులకు కుటుంబ నియంత్రణ చేస్తే బాగుంటుందని వాటి సంతతి పెరుగకుండా ఉంటుందని అటవి శాఖ అధికారులకు సూచించారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

**-వైద్యులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి.**

**-జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.**




సంగారెడ్డి, జనవరి 12(నేటి నిజం ప్రతినిధి)జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, నర్సులు, వైద్య సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటిస్తూ అన్ని వేళల అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందేలా ఆసుపత్రి నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.

సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో మెడికల్ కాలేజీ, సంగారెడ్డి, జోగిపేట నర్సింగ్ కళాశాలలు, టీ-హబ్, , జోగిపేటలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులు, అవసరమైన వైద్య పరికరాలు (ఎక్విప్‌మెంట్) తదితర అంశాలపై సమీక్షించి పలు కీలక సూచనలు చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆసుపత్రుల్లో వైద్యులు, వైద్య సిబ్బంది అన్ని వేళలూ అందుబాటులో ఉండి రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని స్పష్టం చేశారు. ఆసుపత్రుల్లో అవసరమైన అన్ని రకాల మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని, మందులకు ఎలాంటి కొరత తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. రోగులకు అవసరమైన మందులను బయటకు రాయొద్దని స్పష్టం చేశారు.

వైద్యులు, నర్సులు, సిబ్బంది హాజరు వ్యవస్థ పారదర్శకంగా ఉండేలా ఫేస్ రికగ్నిషన్ ఆధార్ బేస్డ్ విధానంలో జీతాల చెల్లింపు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ మురళీ కృష్ణ కు సూచించారు.

సంగారెడ్డి నర్సింగ్ కాలేజీ భవన ప్రారంభానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు తక్షణమే పూర్తి చేయాలని టీజీఎంఐడీసీ ఈఈ రవీందర్ రెడ్డికి ఆదేశించారు. అదేవిధంగా జోగిపేటలో నిర్మాణంలో ఉన్న 150 పడకల ప్రభుత్వ ఆసుపత్రి మరియు నర్సింగ్ కళాశాల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ మురళీకృష్ణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వసంత్ రావు, టీజీఎంఐడీసీ ఈఈ రవీందర్ రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.

# చేనేత రుణమాఫీ కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం : మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి




నల్గొండ, జనవరి 12: చేనేత రుణ మాఫీ కోసం కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి తెలిపారు. సోమవారం భూదాన్ పోచంపల్లిలో చేనేత రుణ మాఫీ, చేనేత సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చేనేత సమస్యల పరిష్కారం కోసం రాజకీయాలకతీతంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ దృష్టికి రుణమాఫీ విషయాన్ని తీసుకెళ్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేయక కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తుందని, రుణమాఫీ విషయంలో కాలయాపన చేస్తూ కార్మికులను మోసం చేస్తుందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. చేనేత కార్మికులకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు సీత వెంకటేశ్, మండలాధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, మాజీ మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, జిల్లా నాయకులు కోట మల్లారెడ్డి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కనీదాల భూపాల్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి, కౌన్సిలర్ గుండు మధు, కర్నాటి రవీందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి గునిగంటి మల్లేశం గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి చిలువేరు బాల నర్సింహ, నాయకులు ముత్యాల మహిపాల్ రెడ్డి, కందాల సుధాకర్ రెడ్డి, కర్నాటి రవి, గుండు మధు, గంజి బసవలింగం, ఎన్నం శివకుమార్, మంగళపల్లి శ్రీహరి, జల్లి నరసింహ, కర్నాటి పురుషోత్తం, గుండు ప్రవీణ్, బోడ దయానంద్, జల్ది నరసింహ, భారత భూషణ్, భారత గిరివాసు, బొమ్మ హరిశంకర్, వనం వెంకటేశం, కొంక లక్ష్మీనారాయణ, కర్నాటి అంజమ్మ పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగకు విశాఖ -విజయవాడ మధ్య 12 ప్రత్యేక రైళ్లు

అమరావతి, జనవరి 12:ఆంధ్రుల అతి పెద్ద పండుగ సంక్రాంతికి ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే పలు ప్రత్యేక రైళ్లను సోమవారం నుంచి ప్రారంభించింది. విశాఖ -విజయవాడ మధ్య 12 జన్ సాధారణ్ రైళ్లను నడుపుతుంది.

జనవరి 12,13, 14,16 ,18 తేదీలో విశాఖలో ఉదయం 10 గంటలకు ప్రారంభమై సాయంత్రం 4 గంటలకు విజయవాడకు చేరుకుంటుందని అధికారులు ప్రకటించారు. అదే విధంగా విజయవాడ నుంచి విశాఖకు సాయంత్రం 6.30 గంటలకు బయలు దేరి రాత్రి 12.35 గంటలకు చేరుకుంటుందన్నారు.

ఈ ప్రత్యేక రైళ్లు దువ్వాడ, అనకాపల్లి, యలమంచిలి, తుని, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తాడేపల్లిగూడెం. ఏలూరు. గన్నవరం స్టేషన్ల మీదుగా రాకపోకలు కొనసాగించనున్నాయని వెల్లడించారు.

కాగా సికింద్రాబాద్ నుంచి విజయవాడకు 10 ప్రత్యేక రైళ్లను నడుపుతుంది . ఈ రైళ్లు ఈనెల 13,18,19 తేదీల్లో ఉదయం 6 గంటలకు సికింద్రాబాద్ నుంచి ప్రారంభం అవుతుందని నడుస్తాయని తెలిపారు. ఈనెల 17,19 తేదీల్లో మధ్యాహ్నం 2.40 గంటలకు విజయవాడ నుంచి హైదరాబాద్‌కు ప్రత్యేక రైళ్లు నడుస్తాయని వెల్లడించారు.

ఛైర్ కార్ బోగీల్లో ముందస్తు రిజర్వేషన్ చేసుకునే సదుపాయం ఉందని ప్రయాణికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. రిజర్వేషన్ చేసుకోని వారి కోసం రైలులో సగానికి పైగా జనరల్ బోగీలు వాడుకోవచ్చన్నారు.

# విద్యుత్ అంతరాయాలకు చెక్..

**-ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చిత్రపటానికి పాలాభిషేకం**



అమరావతి, జనవరి 12: గ్రామాలలో విద్యుత్ అంతరాయాలకు కూటమి ప్రభుత్వం చెక్ పెట్టిందని సర్పంచ్ కోసూరు అనూష అన్నారు. మోపిదేవి మండల పరిధిలోని కోసూరు వారిపాలెం గ్రామంలో కేంద్ర ప్రభుత్వ పథకమైన "పునరుద్ధరించబడిన పంపిణీ రంగ పథకం " కార్యక్రమాన్ని సర్పంచ్ అనూష ఈ రోజు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక కూటమి నాయకులు అలాగే గ్రామస్తులతో కలిసి అనూష 24 గంటల విద్యుత్ సరఫరాను ప్రారంభించారు.

అనంతరం అవనిగడ్డ శాసనసభ్యులు, రాష్ట్ర శాసనసభ ఎథిక్స్ కమిటీ చైర్మన్ మండలి బుద్ధప్రసాద్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. తమ గ్రామ అభివృద్ధికి బుద్ధప్రసాద్ కృషి చేస్తున్నారని సర్పంచ్ అనూష కొనియాడారు. నాగాయతిప్ప టౌన్ ఫీడర్ పరిధిలోని కోసూరువారిపాలెం గ్రామపంచాయతీకి త్రీ ఫేస్ విద్యుత్ అమర్చడం వలన 24 గంటల పాటు గ్రామంలో విద్యుత్ సరఫరా అవుతుందని ఖీఆూా నాగాయతిప్ప టౌన్ ఫీడర్ ఇంజనీరింగ్ సహాయకులు సురేష్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు సనకా వెంకట రాజేష్ బాబు, ఉప సర్పంచ్ కోసూరు రాధాకృష్ణమూర్తి, గ్రామ ప్రముఖులు కోసూరు శివనాగమల్లేశ్వరరావు, పిఎసిఎస్ చైర్మన్ కోసూరు నాగమల్లేశ్వరరావు, బీజేపీ మండల అధ్యక్షుడు సనకా ప్రశాంత్, కోసూరు మునీంద్ర, యక్కటి రామాంజనేయులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు యక్కటి హనుమాన్ ప్రసాద్, గరికిపాటి కృష్ణ ప్రసాద్, కోసూరు రామారావు, కోసూరు పవన్, కోసూరు అమలేశ్వరరావు, సనకా జనార్ధనరావు, కోసూరు వేణుగోపాలరావు, బడే వినయ్, బడే రామకృష్ణ, విద్యుత్ శాఖ సహాయకులు డొక్కు శివరామకృష్ణ, భోగిరెడ్డి రాజా, కోసూరు పున్నయ్య, కోసూరు రేణుకయ్య, కోసూరు రామాంజనేయులు, మేస్త్రి మునిపల్లి శ్రీనివాసరావు లతో పాటు పెద్ద సంఖ్యలో కూటమి పార్టీల శ్రేణులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రపంచంలో అత్యంత వేగంగా పెరుగుతున్న అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ : ప్రధాని

న్యూఢిల్లీ, జనవరి 12:గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో కచ్, సౌరాష్ట్ర ప్రాంతాల కోసం ఏర్పాటు చేసిన వైబ్రెంట్ గుజరాత్ ప్రాంతీయ సదస్సును ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి శ్రీ మోదీ మాట్లాడుతూ, 2026 ప్రారంభం తర్వాత తాను మొదటిసారి గుజరాత్‌కు వచ్చానని పేర్కొన్నారు. ఈ రోజు ఉదయం తాను సోమనాథుని దివ్య దర్శనం చేసుకున్నానని, ఇప్పుడు రాజ్‌కోట్‌లో జరుగుతున్న ఈ గొప్ప కార్యక్రమంలో పాల్గొంటున్నానని ఆయన అన్నారు. "వికాస్ భీ, విరాసత్ భీ" (అభివృద్ధి – వారసత్వం) మంత్రం ప్రతిచోటా ప్రతిధ్వనిస్తోందని ఆయన అన్నారు. వైబ్రెంట్ గుజరాత్ ప్రాంతీయ సదస్సుకు దేశం నలుమూలల నుంచి, ప్రపంచంలోని ఇతర ప్రాంతాల వచ్చిన అందరికీ ప్రధానమంత్రి స్వాగతం పలికారు. శుభాకాంక్షలు తెలిపారు.

వైబ్రెంట్ గుజరాత్ సదస్సు వేదిక ఎప్పుడు సిద్ధమైనా, తాను దానిని కేవలం ఒక సదస్సుగా చూడడం లేదని, 21వ శతాబ్దపు ఆధునిక భారతదేశ ప్రయాణంగా చూస్తున్నానని శ్రీ మోదీ అన్నారు. ఇది ఒక కలగా మొదలై, ఇప్పుడు చెక్కుచెదరని విశ్వాసానికి చేరుకుందని ఆయన అభిప్రాయపడ్డారు. రెండు దశాబ్దాలలో, వైబ్రెంట్ గుజరాత్ ప్రయాణం ప్రపంచ ప్రమాణంగా మారిందని, ఇప్పటి వరకు పది సదస్సులు జరిగాయని, ప్రతి ఒక్కటి సదస్సు గుర్తింపును, పాత్రను బలోపేతం చేసిందని ఆయన చెప్పారు.

వైబ్రెంట్ గుజరాత్ సదస్సు దార్శనికతతో తనకు మొదటిరోజు నుంచే అనుబంధం ఏర్పడిందని, ప్రారంభ దశలో గుజరాత్‌లో ఉన్న సామర్థ్యాన్ని ప్రపంచానికి తెలియజేయడం, ప్రజలను ఆహ్వానించడం, పెట్టుబడులు పెట్టేలా చేసి భారత్‌కే కాకుండా ప్రపంచ పెట్టుబడిదారులకు కూడా లాభం చేకూర్చడం లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన గుర్తు చేశారు. నేడు ఈ సదస్సు పెట్టుబడులకే పరిమితం కాకుండా, ప్రపంచ వృద్ధి, అంతర్జాతీయ సహకారం భాగస్వామ్యానికి ఒక వేదికగా మారిందని ఆయన స్పష్టం చేశారు. సంవత్సరాలుగా ప్రపంచ భాగస్వాముల సంఖ్య నిరంతరం పెరుగుతోందని, ఈ సదస్సు సమ్మిళితానికి ఒక ప్రధాన ఉదాహరణగా నిలిచిందని ప్రధాన మంత్రి తెలిపారు. కార్పొరేట్ సమూహాలు, సహకార సంఘాలు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలు (ఎంఎస్ఎంఈలు), స్టార్టప్‌లు, బహుళపాక్షిక, ద్వైపాక్షిక సంస్థలు, అలాగే అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు ఇక్కడ ఒక వేదికపై చేరి చర్చలు, సంభాషణలలో పాల్గొని గుజరాత్ అభివృద్ధిలో భుజం భుజం కలిపి నడుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

గత రెండు దశాబ్దాలుగా, వైబ్రెంట్ గుజరాత్ సదస్సు స్థిరంగా ఏదో ఒక కొత్త, ప్రత్యేకమైన అంశాన్ని పరిచయం చేస్తోందని, ఈ వైబ్రెంట్ గుజరాత్ ప్రాంతీయ సదస్సు కూడా ఈ సంప్రదాయానికి మరో ఉదాహరణ అని ప్రధానమంత్రి అన్నారు. గుజరాత్‌లోని వివిధ ప్రాంతాలలో వినియోగంలోకి రాని సామర్థ్యాన్ని నిర్వహణగా మార్చడం ఈ ప్రాంతీయ సదస్సు ప్రధాన లక్ష్యమని ఆయన ప్రముఖంగా తెలిపారు. కొన్ని ప్రాంతాలలో తీరప్రాంత బలం ఉందని, మరికొన్ని ప్రాంతాలలో పెద్ద గిరిజన ప్రాంతం ఉందని, కొన్నింటిలో పారిశ్రామిక సముదాయాల పెద్ద వ్యవస్థ ఉందని, ఇంకొన్ని ప్రాంతాలలో వ్యవసాయం, పశుపోషణకు సంబంధించిన గొప్ప సంప్రదాయం ఉందని శ్రీ మోదీ పేర్కొన్నారు. గుజరాత్‌లోని ప్రతి ప్రాంతానికీ తనదైన బలం ఉందని, ఈ ప్రాంతీయ సదస్సు ఆ ప్రాంతీయ అవకాశాలపై దృష్టి సారించి ముందుకు సాగుతోందని ఆయన ఉద్ఘాటించారు.

21వ శతాబ్దంలో పావు వంతు కాలం గడిచిపోయిందని, ఇటీవలి సంవత్సరాలలో భారతదేశం వేగవంతమైన పురోగతిని సాధించిందని, ఇందులో గుజరాత్, దాని ప్రజలూ ప్రధాన పాత్ర పోషించారని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారే దిశగా భారత్ పయనిస్తోందని, భారతదేశంపై ప్రపంచ అంచనాలు నిరంతరం పెరుగుతున్నట్టు గణాంకాలు స్పష్టంగా సూచిస్తున్నాయని ఆయన అన్నారు. భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థ అని, ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉందని, వ్యవసాయ ఉత్పత్తి కొత్త రికార్డులను సాధిస్తోందని, పాల ఉత్పత్తిలో భారత్ అగ్రస్థానంలో ఉందని, జనరిక్ ఔషధాల ఉత్పత్తిలో నంబర్ వన్‌గా ఉందని, ప్రపంచంలోనే అత్యధికంగా టీకాలను ఉత్పత్తి చేసే దేశంగా ఉందని శ్రీ మోదీ ఉద్ఘాటించారు.

భారతదేశ వృద్ధికి సంబంధించిన వాస్తవ పత్రం (ఫ్యాక్ట్ షీట్) 'సంస్కరణ, నిర్వహణ, మార్పు మంత్రం విజయ గాథ" అని శ్రీ మోదీ స్పష్టం చేశారు. గత 11 సంవత్సరాలలో మొబైల్ డేటా లో ప్రపంచంలోనే భారత్ అతిపెద్ద వినియోగదారుగా మారిందని, యూపీఐ ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుత కాల నంబర్ వన్ –టైమ్ డిజిటల్ లావాదేవీల వేదికగా ఉద్భవించిందని ఆయన తెలిపారు. గతంలో పది మొబైల్ ఫోన్లలో తొమ్మిది దిగుమతి అవుతుండేవని, కానీ నేడు భారత్ ప్రపంచంలో రెండవ అతిపెద్ద మొబైల్ ఫోన్ ఉత్పత్తిదారుగా ఉందని ఆయన పునరుద్ఘాటించారు. భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థను కలిగి ఉందని, సౌర విద్యుత్ ఉత్పత్తిలో మూడు అగ్రగామి దేశాలలో ఒకటిగా ఉందని, మూడవ అతిపెద్ద విమానయాన మార్కెట్‌గా ఉందని, ప్రపంచవ్యాప్తంగా మూడు అగ్రగామి మెట్రో నెట్‌వర్క్‌లలో ఒకదాన్ని కలిగి ఉందని ప్రధానమంత్రి వివరించారు.

ఈరోజు ప్రపంచంలోని ప్రతి నిపుణుడు, సంస్థలు భారత్ పై విశ్వాసంతో ఉన్నాయని ప్రధాన మంత్రి అన్నారు. ఐఎంఎఫ్ భారత్ ను ప్రపంచ వృద్ధి చోదకంగా అభివర్ణించిందని, ఎస్ అండ్ పీ పద్దెనిమిది సంవత్సరాల తర్వాత భారతదేశ రేటింగ్‌ను పెంచిందని, ఫిచ్ రేటింగ్స్ భారత స్థూల స్థిరత్వం, ఆర్థిక విశ్వసనీయతను ప్రశంసించాయని ప్రధానమంత్రి పేర్కొన్నారు. తీవ్రమైన ప్రపంచ అనిశ్చితి మధ్య కూడా అసాధారణమైన సుస్థిరత్వాన్ని కలిగి ఉన్నందునే ప్రపంచవ్యాప్తంగా భారత్ పై నమ్మకం పెరుగుతోందని ఆయన అన్నారు. భారతదేశంలో రాజకీయ స్థిరత్వం, విధానాల కొనసాగింపు, పెరుగుతున్న కొనుగోలు శక్తితో కొత్త మధ్యతరగతి విస్తరణ కారణంగా భారత్ అపరిమిత అవకాశాలు కలిగిన దేశంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. "ఇదే సమయం. ఇదే సరైన సమయం" అని ఎర్రకోట నుంచి తాను చెప్పిన మాటలను గుర్తు చేస్తూ, దేశంలోని, ప్రపంచంలోని ప్రతి పెట్టుబడిదారుడికి భారతదేశ అవకాశాలను సద్వినియోగం చేసుకోవడానికి ఇదే నిజంగా సరైన సమయమని శ్రీ మోదీ ఉద్ఘాటించారు. వైబ్రెంట్ గుజరాత్ ప్రాంతీయ సదస్సు కూడా పెట్టుబడిదారులందరికీ "సౌరాష్ట్ర–కచ్ ప్రాంతంలో పెట్టుబడి పెట్టడానికి, ఇదే సమయం, ఇదే సరైన సమయం" అనే సందేశాన్ని అందిస్తోందని ఆయన పేర్కొన్నారు.

గుజరాత్ లోని సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాలు సవాళ్లు ఎంత పెద్దవైనా, నిజాయితీగా కష్టపడి కృషి చేస్తే విజయం ఖాయమని నేర్పే ప్రాంతాలని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. ఈ శతాబ్దం ప్రారంభంలో తీవ్రమైన భూకంపంతో అతలాకుతలమైన కచ్ ఇదేనని, సంవత్సరాల తరబడి కరవుతో బాధపడిన సౌరాష్ట్ర ఇదేనని, అక్కడ తల్లులు, అక్కాచెల్లెళ్ళు తాగునీటి కోసం చాలా కిలోమీటర్లు నడవాల్సి వచ్చేదని, విద్యుత్ అనిశ్చితంగా ఉండేదని, ఇబ్బందులు ప్రతిచోటా ఉండేవని ఆయన గుర్తు చేసుకున్నారు. ఆ కాలం నాటి కథలను నేటి 20–25 సంవత్సరాల యువత కేవలం విన్నారని, ఆ రోజుల్లో కచ్ లేదా సౌరాష్ట్రలో ఎక్కువ కాలం ఉండడానికి ప్రజలు ఇష్టపడేవారు కాదని, ఆ పరిస్థితులు ఎప్పటికీ మారవని పించేదని ఆయన అన్నారు. అయితే, కాలం మారుతుందనడానికి చరిత్రే సాక్ష్యం అని, నిజంగానే మారుతుందని, సౌరాష్ట్ర, కచ్ ప్రజలు తమ కృషి ద్వారా తమ రాతను తామే మార్చుకున్నారని ఆయన ఉద్ఘాటించారు.

సౌరాష్ట్ర కచ్ నేడు కేవలం అవకాశాల ప్రాంతాలు మాత్రమే కాదు, భారతదేశ వృద్ధికి ప్రాధాన్య ప్రాంతాలుగా మారాయని శ్రీ మోదీ ప్రముఖంగా పేర్కొన్నారు. ఈ ప్రాంతాలు ఆత్మనిర్భర్ భారత్ ప్రచారాన్ని నడిపిస్తున్న ప్రధాన కేంద్రాలుగా భారతదేశాన్ని ప్రపంచ తయారీ కేంద్రంగా చేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని, ఈ పాత్ర మార్కెట్ ఆధారితంగా ఉండటంతో, పెట్టుబడిదారుల నమ్మకాన్ని కూడా పెంచుతోందని అన్నారు.

ఒక్క రాజ్‌కోట్‌లోనే 2.5 లక్షలకు పైగా ఎంఎస్ఎంఈలు ఉన్నాయని, వాటిలోని వివిధ పారిశ్రామిక క్లస్టర్లలో స్క్రూడ్రైవర్ల నుంచి ఆటో విడిభాగాలు, యంత్ర పరికరాలు లగ్జరీ కార్ లైనర్లు, విమానాలు, యుద్ధ విమానాలు, రాకెట్ భాగాల వరకు అన్నీ తయారవుతాయని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ఈ ప్రాంతం తక్కువ వ్యయంతో తయారీ నుంచి అధిక కచ్చితత్వం, అధిక సాంకేతికత కలిగిన తయారీ వరకు మొత్తం విలువ శ్రేణికి మద్దతు ఇస్తుందని ఆయన చెప్పారు. ఇక్కడి నగల పరిశ్రమ స్థాయిలోనూ, ,నైపుణ్యం లోనూ, అనుసంధానం లోనూ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిందని తెలిపారు.

ప్రపంచంలోనే అతిపెద్ద ఓడలను విడగొట్టే స్థలం అలంగ్‌లో ఉందని, ఇక్కడ ప్రపంచంలోని ఓడలలో మూడింట ఒక వంతు పునరుపయోగం అవుతోందని, ఇది చక్రభ్రమణ ఆర్థిక వ్యవస్థలో భారత నాయకత్వానికి నిదర్శనమని ప్రధానమంత్రి తెలిపారు. భారత్ అతిపెద్ద టైల్స్ తయారీదారులలో ఒకటిగా ఉందని, ఇందులో మోర్బీ జిల్లా ప్రధాన పాత్ర పోషిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఇక్కడ తయారయ్యే టైల్స్ అంతర్జాతీయ ప్రమాణాలతో తక్కువ ధరకే లభిస్తాయని చెప్పారు. మోర్బీ, జామ్‌నగర్, రాజ్‌కోట్ కలిసి ఒక త్రిభుజాన్ని ఏర్పరుస్తాయని, అది "మినీ జపాన్" అవుతుందని ఒకప్పుడు తాను ఊహించానని శ్రీ మోదీ గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో తన ప్రకటనను చాలా ఎగతాళి చేశారని, అయితే నేడు ఆ దార్శనికత వాస్తవరూపం దాల్చడం స్వయంగా చూస్తున్నానని ఆయన అన్నారు.

ఆధునిక తయారీకి ప్రధాన కేంద్రంగా ఎదుగుతున్న ధోలేరా ప్రత్యేక పెట్టుబడి ప్రాంతం పట్ల గర్వం వ్యక్తం చేస్తూ, భారత మొదటి సెమీ కండక్టర్ ఫ్యాబ్రికేషన్ కేంద్రం ధోలేరాలో ఏర్పాటు అవుతోందని, ఇది భవిష్యత్తు సాంకేతికతలలో ఈ ప్రాంతానికి ముందస్తు ప్రయోజనాన్ని ఇస్తుందని శ్రీ మోదీ తెలిపారు. అనువైన మౌలిక సదుపాయాలు, అవసరమైన విధానం, దీర్ఘకాల ప్రణాళికతో పెట్టుబడులు పెట్టేందుకు ఈ ప్రాంతం పూర్తి సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు.

సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాలు భారత హరిత వృద్ధి, హరిత చలనశీలత, ఇంధన భద్రతకు ప్రధాన కేంద్రాలుగా ఎదుగుతున్నాయని శ్రీ మోదీ అన్నారు. కచ్‌లో 30 గిగావాట్ల సామర్థ్యం గల పునరుత్పాదక ఇంధన పార్కును అభివృద్ధి చేస్తున్నారని, ఇది ప్రపంచంలోనే అతిపెద్ద హైబ్రిడ్ ఇంధన పార్కు అవుతుందని, పారిస్ నగరం లోని పార్కు కంటే ఐదు రెట్లు పెద్దదని ఆయన తెలిపారు. ఈ ప్రాంతంలో స్వచ్ఛ ఇంధనం, కేవలం నిబద్ధత మాత్రమే కాదని, ఒక వాణిజ్య స్థాయి వాస్తవం అని ఆయన ఉద్ఘాటించారు. కచ్, జామ్‌నగర్ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ప్రధాన కేంద్రాలు అవుతున్నాయని ప్రధానమంత్రి పేర్కొన్నారు. పునరుత్పాదక ఇంధనంతో పాటు గ్రిడ్ స్థిరత్వం, విశ్వసనీయత కోసం కచ్‌లో ఒక భారీ బ్యాటరీ ఇంధన శక్తి నిల్వ వ్యవస్థ కూడా సిద్ధమవుతోందని తెలిపారు.

సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాల మరో గొప్ప శక్తి వాటి ప్రపంచ స్థాయి ఓడరేవుల పై ఉందని, వీటి ద్వారా భారత్ నుంచి ఎగుమతులు జరుగుతున్నాయని ప్రధానమంత్రి చెప్పారు. పిపావావ్, ముంద్రా ఓడరేవులు ఆటోమొబైల్ ఎగుమతులకు ప్రధాన కేంద్రాలుగా మారాయని, గత సంవత్సరం గుజరాత్ ఓడరేవుల నుంచి దాదాపు 1.75 లక్షల వాహనాలు ఎగుమతి అయ్యాయని ఆయన పేర్కొన్నారు. రవాణా కు మించి, ఓడరేవు ఆధారిత అభివృద్ధి లోని ప్రతి అంశం లోనూ అంతులేని పెట్టుబడి అవకాశాలు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాల అభివృద్ధి, పెట్టుబడిదారులకు బలమైన మద్దతు వ్యవస్థతో మత్స్య రంగానికి గుజరాత్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని శ్రీ మోదీ తెలిపారు.

"మౌలిక సదుపాయాలతో పాటు, పరిశ్రమకు సిద్ధంగా ఉండే శ్రామిక శక్తి నేడు అతిపెద్ద అవసరం" అని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. ఈ విషయంలో గుజరాత్ రాష్ట్రం పెట్టుబడి దారులకు పూర్తి భరోసా కల్పిస్తుందని ఆయన తెలిపారు. విద్య, నైపుణ్యాభివృద్ధికి గుజరాత్‌లో ఒక అంతర్జాతీయ సానుకూల వ్యవస్థ ఉందని ఆయన చెప్పారు. కౌశల్య స్కిల్ యూనివర్సిటీ ఆస్ట్రేలియా, సింగపూర్‌లకు చెందిన విశ్వవిద్యాలయాల సహకారంతో భవిష్యత్తుకు అవసరమయ్యే నైపుణ్యాలతో యువతను సిద్ధం చేస్తోందని ఆయన తెలిపారు. నేషనల్ డిఫెన్స్ యూనివర్సిటీ భారత మొట్టమొదటి జాతీయ స్థాయి రక్షణ విశ్వవిద్యాలయం అని ఆయన పేర్కొన్నారు. గతిశక్తి విశ్వవిద్యాలయం రహదారి, రైల్వే, వాయు, జలమార్గాలు, రవాణా రంగాల కోసం నైపుణ్యం కలిగిన శ్రామికశక్తిని సిద్ధం చేస్తుందని తెలిపారు. గుజరాత్‌లో పెట్టుబడులకు హామీతో కూడిన ప్రతిభావంతుల లభ్యత కూడా ఉంటుందని ఉద్ఘాటించారు. భారతదేశంలో అనేక విదేశీ విశ్వవిద్యాలయాలు అవకాశాల కోసం చూస్తున్నాయని, వాటికి గుజరాత్ ప్రాధాన్య గమ్యస్థానంగా మారుతోందని ఆయన అన్నారు. ఇప్పటికే రెండు ప్రధాన ఆస్ట్రేలియా విశ్వవిద్యాలయాలు రాష్ట్రంలో క్యాంపస్‌లను ప్రారంభించాయని, భవిష్యత్తులో మరిన్ని రానున్నాయని ఆయన తెలిపారు.

గుజరాత్ ప్రకృతి, సాహసం, సంస్కృతి, వారసత్వంతో ఒక సంపూర్ణ పర్యాటక అనుభూతిని కలిగిస్తుందని ప్రధాన మంత్రి ప్రత్యేకంగా పేర్కొన్నారు. భారతదేశ 4,500 సంవత్సరాల పురాతన సముద్రయాన వారసత్వానికి ప్రతీకగా నిలుస్తున్న లోథాల్, ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన మానవ నిర్మిత డాక్‌యార్డ్‌కు నిలయంగా ఉందని, ఇక్కడ నేషనల్ మారిటైమ్ హెరిటేజ్ కాంప్లెక్స్ అభివృద్ధి చెందుతోందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం కచ్‌లో రణ్ ఉత్సవ్ జరుపుకుంటున్నారని, అక్కడి టెంట్ సిటీ ఒక ప్రత్యేకమైన అనుభూతిని అందిస్తుందని ఆయన అన్నారు. ఆసియా సింహాలను చూసే అసమానమైన అనుభవం కోసం వన్యప్రాణి ప్రియులు గిర్ అడవిని సందర్శించవచ్చని, ఇది ఏటా తొమ్మిది లక్షల మందికి పైగా పర్యాటకులను ఆకర్షిస్తుందని ఆయన తెలిపారు. సముద్రాన్ని ప్రేమించే వారు బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేట్ పొందిన శివరాజ్‌పూర్ బీచ్‌తో పాటు, బీచ్ పర్యాటకానికి అపారమైన అవకాశాలను కల్పించే మాండవి, సోమనాథ్, ద్వారకలను ఆస్వాదించవచ్చని ఆయన అన్నారు. సమీపంలోని దయ్యూ వాటర్ స్పోర్ట్స్ బీచ్ గేమ్‌లకు ప్రధాన గమ్యస్థానంగా మారుతోందని కూడా ఆయన తెలియచేశారు.

సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాలు శక్తి, అవకాశాలతో నిండి ఉన్నాయని, వాటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని పెట్టుబడిదారులను శ్రీ మోదీ కోరారు. సౌరాష్ట్ర, కచ్‌లో పెట్టే ప్రతీ పెట్టుబడి గుజరాత్ అభివృద్ధికి, దేశ ప్రగతికి ఊతమిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

# మంత్రి పొన్నంతో వెలిచాల భేటీ



కరీంనగర్, జనవరి 12: (నేటినిజం ప్రతినిధి) కరీంనగర్ కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన వెలిచాల రాజేందర్ రావు హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన రాజేందర్ రావుని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగిరే విధంగా పనిచేయాలని సూచించారు.

# శౌర్యానికి పరాక్రమానికి సోమనాథుడు ప్రతీక: ప్రధాని నరేంద్రమోడీ

గుజరాత్ జనవరి 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: శౌర్యానికి పరాక్రమానికి సోమనాథుడు ప్రతీకని ప్రధాని నరేంద్రమోడీ తెలిపారు. ఇది మనకు అద్భుతమైన క్షణాలని అన్నారు. సోమనాథ్ ఆలయంలో మోడీ ప్రత్యేక పూజలు చేశారు. శౌర్య యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోడీ ప్రసంగించారు. 1983 ఇండోర్ మహారాణి సోమనాథ మందిరాన్ని పునర్ నిర్మించారని, ఇది కేవలం చరిత్ర కాదు.. మన ధైర్య సాహసాల ఇతి వృత్తం అని కొనియాడారు. ఎన్నో దాడులను సోమనాథ ఆలయం తట్టుకుందని, సోమనాథుడి ఆలయంతో పాటు భారత్ పైనా దండెత్తారని అన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు..




కరీంనగర్, జనవరి 12: (నేటినిజం ప్రతినిధి) స్వామి వివేకా నంద 164 వ జయంతోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం రోజున అఖిలభారతీయ గ్రాహక పంచాయతీ ఆధ్వర్యంలో కరీంనగర్ హౌసింగ్ బోర్డు కాలనీ లోనీ గ్రంథాలయం, సీనియర్ సిటిజన్ కార్యాలయాల ఆవరణలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద స్వామి పటానికి అఖిల భారతీయ గ్రాహక పంచాయతీ అధ్యక్షులు నలువాల రాజేందర్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. వివేకానంద స్వామి జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని రాజేందర్ అన్నారు. ఈ సందర్భంగా వక్తలు స్వామి వివేకానంద బోధనల ఆశయాల గురించి మాట్లాడారు. 7 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆకుల ప్రకాశ్ , బిఈడి కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ సుదర్శన్ రామచంద్రమిషన్ ధ్యాన శిక్షకుడు మాస్టర్ రామకృష్ణ రెడ్డి , యువనేత ఉదయ్ లు మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి నిచ్చే స్వామి వివేకానంద వారి సందేశాలను యువత గ్రహించి వారి ఆశయాలకు అనుగుణంగా ప్రవర్తనలను అలవర్చుకోవాలని యువతకు పిలుపు నిచ్చారు.. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆకుల ప్రకాశ్, నల్ల సుదర్శన్, సీనియర్ సిటిజన్ కమిటీ అధ్యక్షులు చందా సుధాకర్ , వివేకానంద యూత్ సభ్యులు స్పందన్ సంజీవ్, శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, రాంరెడ్డి, లక్ష్మీనారాయణ, గూడెల్లి రాజకుమార్ తోట సాగర్, తోట సతీష్ అఖిల భారతీయ గ్రాహక పంచాయతీ ఉపాధ్యక్షులు గంద్ర సత్యనారాయణ రావు , సెక్రటరీ సురభి శ్రీధర్, జిల్లా కార్య నిర్వాహకుడు నాగమల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు

# రెడ్డి సంక్షేమ సంఘ భవనం ప్రారంభం



కరీంనగర్, జనవరి 12: (నేటినిజం ప్రతినిధి) కరీంనగర్ జిల్లా కేంద్రంలోని శ్రీనగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన రెడ్డి సంక్షేమ సంఘం భవనాన్ని సోమవారం రోజున మాజీమంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ , మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో కలిసి భవనాన్ని ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన అతిధులకు రెడ్డి సంక్షేమ సంఘం ప్రతినిధులు స్వాగతం పలికారు. అనంతరం భవనాన్ని ఎమ్మెల్యే గంగుల ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో సుమారు 1600 కోట్ల రూపాయలు వెచ్చించి నగరాన్ని అభివృద్ధి చేశామన్నారు. అన్ని కుల సంఘ భవనాలకు స్థలం కేటాయించడం తోపాటు నిధులు మంజూరు చేసి నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు. కరీంనగర్ నగరంలో మట్టి కనపడకుండా రోడ్లు వేశామన్నారు. ఈ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు గడుస్తున్నపటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న మాదిరిగా ఉందని, గుంతలు పడ్డ రోడ్లను కూడా పూడ్చలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. ఇప్పటివరకు ఎమ్మెల్యేలకు రావలసిన నిధులు ఒక్క రూపాయి కూడా రాలేదన్నారు. ప్రభుత్వం ఏదైనాప్పటికీ ప్రభుత్వంతో పోరాడి కరీంనగర్ కు నిధులు నిధులు తెస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగులతో పాటు మాజీ ఎంపీ బోయిన్పల్లి వినోద్ కుమార్, సుడా చైర్మన్ శ్రీ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ,మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు , మాజీ గ్రంథాలయ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్ మాజీ కార్పొరేటర్లు బుచ్చిరెడ్డి , మహేష్ , నాయకులు రమేష్ రెడ్డి , రఘు, శంకర్ రెడ్డి, పోరెడ్డి శ్రీహరి రెడ్డి, సంఘ బాధ్యులు చెన్నాడి రాజేశ్వర్ రెడ్డి, ఎడబోయిన శ్రీనివాసరెడ్డి గడ్డం ప్రశాంత్ రెడ్డి , గడ్డం జగత్ పాల్ రెడ్డి , రామకృష్ణారెడ్డి ఈశ్వర్ రెడ్డి ,భాస్కర్ రెడ్డి , దశరథ రెడ్డి, రమణారెడ్డి , కుల పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

# టికెట్ల రేట్ల పెంపు ఉండదన్నారు కదా.. రాత్రికి రాత్రి జీవోలు ఎలా వస్తున్నాయి

**-సచివాలయంలోనే ఒక పెద్ద సస్పెన్స్ థ్రిల్లర్ సినిమా నడుస్తోంది**

**-మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు హరీశ్‌రావు**

హైదరాబాద్ జనవరి 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );తెలంగాణలో ఇప్పుడు థియేటర్ల కంటే.. సచివాలయంలోనే ఒక పెద్ద సస్పెన్స్ థ్రిల్లర్ సినిమా నడుస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు హరీశ్‌రావు తెలిపారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా.. ఉంటే ఎవరి కంట్రోల్‌లో ఉంది అనే అనుమానం ప్రతి ఒక్కరికీ కలుగుతోందని అన్నారు. ఒకవైపు టికెట్ ధరలు పెంచుతూ జీవో బయటికి వస్తుందని.. మరో వైపు.. ఆ శాఖకు బాధ్యత వహించాల్సిన సినిమాటోగ్రఫీ మంత్రి గారేమో.. నాకు తెలియదు.. నా ప్రమేయం లేదు.. నా దగ్గరికి ఫైల్ రాలేదు అని నిస్సహాయంగా చేతులెత్తేస్తారని తెలిపారు. శాఖ ఒకరిది.. పెత్తనం మరొకరిది.. జీవో ఇచ్చేది ఇంకొకరు అని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. సాక్షాత్తు ఒక క్యాబినెట్ మంత్రికి తెలియకుండానే.. ఆయన శాఖలో ఇంత పెద్ద నిర్ణయం జరిగిపోతుంటే.. అసలు ఈ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నది ఎవరు అని ప్రశ్నించారు. అసలు మీరు నడుపుతున్నది సర్కారా.. లేక సర్కస్ కంపెనీనా అని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. టికెట్ల పెంపు విషయంలో హైకోర్టు మొట్టి కాయలు వేసినా.. ఈ ప్రభుత్వ తీరు మారకపోవడం శోచనీయమని హరీశ్‌రావు విమర్శించారు. ఒక వైపు అసెంబ్లీ సాక్షిగా సొంత డబ్బా.. మరొక వైపు క్షేత్రస్థాయిలో అడ్డగోలు నిర్ణయాలు. చెప్పేదొకటి, చేసేది మరొకటి.. పేపర్లలో కలరింగ్ ఇచ్చేది ఇంకొకటని అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా ఏమని ప్రగల్భాలు పలికారని, ఆయన చెప్పిన వ్యాఖ్యలను గుర్తుచేశారు. నేను ఈ సీట్లో ఉన్నంత కాలం సినిమా టికెట్ రేట్ల పెంపు ఉండదు, బెనిఫిట్ షోలు ఉండవు, ఎవరికీ స్పెషల్ ప్రివిలేజ్ ఇవ్వం అని మైకు పట్టుకొని ఊదరగొట్టినవ్ కదా అని రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు.

# మహారాజ్ రచనల ద్వారా మానవాళి ఎదుర్కొంటున్న సవాళ్లకు ఆధ్యాత్మిక పరిష్కారం

న్యూఢిల్లీ, జనవరి 12:శ్రీమద్ విజయరత్న సుందర్ సురీశ్వర్ మహారాజ్ 500వ పుస్తకావిష్కరణ సందర్భంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈరోజు వీడియో మాధ్యమం ద్వారా ప్రసంగించారు. ఈ పవిత్ర సందర్భంలో ముందుగా పూజనీయులైన భువనభాను సురీశ్వర్ మహారాజ్ పాదాలకు ప్రణమిల్లుతున్నానని ఆయన పేర్కొన్నారు. అలాగే ప్రశాంతమూర్తి సువిశాల గచ్ఛాధిపతి పూజనీయ శ్రీమద్ విజయ రాజేంద్ర సూరీశ్వర్ మహారాజ్, శ్రీ కల్పతరు సురీశ్వర్ మహారాజ్, సరస్వతీ కృపాపాత్ర పరమ పూజనీయ ఆచార్య భగవంత్ శ్రీమద్ విజయరత్న సుందర సురీశ్వ మహారాజ్ సహా కార్యక్రమంలో పాల్గొన్న సాధ్వి-సాధువులందరికీ సగౌరవ వందనమాచరించారు. అంతేకాకుండా ఊర్జా మహోత్సవ్ కమిటీ సభ్యులందరికీ ప్రశంసలతోపాటు అభినందనలు తెలిపారు.

శ్రీమద్ విజయరత్న సుందర్ సురీశ్వర్ మహారాజ్ 500వ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాలుపంచుకోవడం తనతో పాటు అందరికీ దక్కిన అదృష్టమని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. జ్ఞానాన్ని గ్రంథాలకు పరిమితం చేయకుండా స్వీయ ఆచరణ ద్వారా ఆయన అందరికీ ఆదర్శప్రాయులయ్యారని కొనియాడారు. మహారాజ్ వ్యక్తిత్వం సంయమనం, నిరాడంబరత, స్పష్టతల అద్భుత సమ్మేళనమని పేర్కొన్నారు. ఆయన రచనలలో అనుభవసారం ఉట్టిపడుతుందని, వచనాల్లో కరుణాశక్తి ప్రవహిస్తుందని, చివరకు మౌనంలోనూ ఆయన మనకు మార్గదర్శనం చేస్తారని ప్రముఖంగా ప్రస్తావించారు. మహారాజ్ విరచిత 500వ పుస్తకం "ప్రేమ్ను విశ్వ, విశ్వనో ప్రేమ్" అనేక విషయాలను ప్రబోధిస్తుందని, ఈ సృజనాత్మక రచన ద్వారా సమాజం, యువతరమే కాకుండా యావత్ మానవాళి ప్రయోజనం పొందుతుందని విశ్వసిస్తున్నట్లు ప్రధానమంత్రి పేర్కొన్నారు. ఈ ప్రత్యేక సందర్భం, ఊర్జా మహోత్సవం ప్రజలలో నవ్య ఆలోచనా శక్తిని నింపుతాయంటూ, అందరికీ అభినందనలు తెలిపారు.

విశాల సాగర సమాన మహారాజ్ ఆలోచనల్లోని అసంఖ్యాక అనర్ఘ రత్నాల్లో ఈ 500 రచనలు ఒక భాగమని ఆయన అభివర్ణించారు. నేడు మానవాళి ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు అవి సరళ, ఆధ్యాత్మిక పరిష్కారాన్ని సూచిస్తాయని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. సమయ, సందర్భానుసారం ఈ విభిన్న గ్రంథాలు మార్గనిర్దేశం చేస్తాయని ఆయన స్పష్టం చేశారు. తీర్థంకరులు, పూర్వ ఆచార్యులు ప్రబోధించిన అహింస, నిస్వార్థం, బహుముఖత్వం వంటి లక్షణాలు ప్రేమ, సహనం, సామరస్యం ఈ రచనలలో ఆధునిక-సమకాలీన రూపేణా దర్శనమిస్తాయని తెలిపారు. ముఖ్యంగా విభజన- సంఘర్షణలతో సతమతమవుతున్న నేటి ప్రపంచం "ప్రేమ్ను విశ్వ, విశ్వనో ప్రేమ్" పుస్తకం గతం కన్నా వర్తమానంలోనే అత్యావశ్యకమన్నారు. ఇది కేవలం ఒక పుస్తకం కాదని... ఒక మంత్రమని, ప్రేమ భావన లోని శక్తిని పరిచయం చేస్తూ, ప్రపంచం అభిలషించే శాంతిసామరస్యాలకు మార్గం చూపుతుందని ఆయన స్పష్టం చేశారు.

"పరస్పరోపగ్రహో జీవనం".. అంటే- ప్రతి జీవి మరొక జీవితో అనుసంధానితమై ఉంటుందన్నది జైన తత్వశాస్త్ర మార్గదర్శక సూత్రమని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు. దీన్ని అర్థం చేసుకుంటే, మన దృక్పథం వ్యక్తిగతం నుంచి సామూహికం దిశగా మళ్లుతుందని, వ్యక్తిగత ఆకాంక్షలకు అతీతంగా సమాజం, దేశం, మానవాళి లక్ష్యాల గురించి ఆలోచిస్తామని ఆయన వివరించారు. ఈ స్ఫూర్తితోనే తాను 'నవకార్ మంత్ర' దినోత్సవంలో పాల్గొన్నానని, 4 వర్గాల వారూ ఏకమైన ఆ చారిత్రక సందర్భంలో తాను 9 వినతులు, 9 సంకల్పాలను ప్రకటించానని గుర్తుచేసుకున్నారు. వాటినిప్పుడు తిరిగి ప్రస్తావిస్తున్నానని చెబుతూ- వీటిలో మొదటిది జల సంరక్షణ అని చెప్పారు. అలాగే రెండోది- 'అమ్మ పేరిట ఓ మొక్క' కాగా... మూడోది- పరిశుభ్రత లక్ష్యం దిశగా పయనం, నాలుగోది- స్థానిక ఉత్పత్తులకు చేయూత, ఐదోది 'భారత్ దర్శన్'ను అనుసరించడం, ఆరోది... ప్రకృతి వ్యవసాయం చేయడం, ఏడోది- ఆరోగ్యకర జీవనశైలిని అనుసరణ కాగా, ఎనిమిదోది యోగా-క్రీడలను జీవితంలో భాగం చేసుకోవడం, తొమ్మిదోది పేదలకు అండదండగా కట్టుబాటుతో నిలవడమని ప్రధానమంత్రి స్పష్టం చేశారు.

"ప్రపంచం మొత్తం మీద యువజన ప్రాబల్యం అధికంగాగల దేశం భారత్ మాత్రమే. వికసిత భారత్ దిశగా దేశం ముందంజకు దోహదం చేస్తున్న ఈ యువశక్తి, అదే సమయంలో సాంస్కృతిక మూలాలను కూడా బలోపేతం చేస్తోంది" అని శ్రీ మోదీ చెప్పారు. ఈ వినూత్న పరిణామంలో మహారాజ్ సాహిబ్ వంటి సాధుజన మార్గనిర్దేశం, వారి సాహిత్యం, ప్రవచనాలు కీలక పాత్ర పోషిస్తాయని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. చివరగా- మరోసారి కృతజ్ఞతలు తెలుపుతూ, మహారాజ్ సాహిబ్ 500వ పుస్తకానికి శుభాకాంక్షలు ప్రకటించారు. మహారాజ్ ఆలోచన విధానం భారత మేధా, నైతిక, మానవ పయనంపై నిరంతరం వెలుగులు ప్రసరింపజేస్తుందని ప్రగాఢ విశ్వాసం ప్రకటిస్తూ ప్రసంగం ముగించారు.

# మణికొండ నేతాజీ పార్క్‌లో యోగ సెంటర్ ప్రారంభం




హైదరాబాద్ (మణికొండ )జనవరి 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );భారత యోగా సంస్థ ఆధ్వర్యములో మణికొండ నేతాజీ పార్క్ లో ప్రోత్సాహకరంగా నెక్నంపూర్ పరిధిలోని స్కైలా అపార్ట్మెంట్ కమ్యూనిటీలో యోగ సెంటర్ ఆదివారం రోజున ప్రారంభోత్సవం అయినది. అందుకు ముఖ్య అతిధులుగా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సుధీర్ కులకర్ణి, డిస్ట్రిక్ట్ 1 ప్రెసిడెంట్ వర్ధన్ నాయక్, సెక్రటరీ యుగంధర్, ఆర్గనైస్ సెక్రటరీ లక్ష్మణ రావు, జోనల్ ప్రెసిడెంట్ మంజు అగర్వాల్ పాల్గొన్నారు, ఈ కార్యక్రమం లో స్కైలా మరియు శివాజీ పార్క్ సాధాక్స్ మరియు శిక్షక్ దీనానంద్, అపార్ట్మెంట్ కమ్యూనిటీ సెక్రెటరీ శివకుమార్ పాల్గొనీ అందరి మన్ననలతో ఇట్టి సెంటర్ ఇన్‌ఛార్జ్‌గా సుధాకర రావుని నియమించడమైనది మరియు ఈ రోజు నుండి ఈ సెంటర్ను భారత యోగా సంస్థలో విలీనం చేయుడం జరిగినదని ఇట్టి సెంటర్ యోగ సాధనను స్కైలా అపార్ట్మెంట్ చుట్టపక్కల అపార్ట్మెంట్ వారు కూడా వినియోగించుకొని లబ్ది పొందవచ్చని నేతాజీ పార్క్ సెంటర్ ఇంచార్జి బి. సుగుణ తెలిపారు.

# ఉత్సాహంగా అల్ఫోర్స్ క్రికెట్ ఛాంపియన్షిప్




కరీంనగర్, జనవరి 12: (నేటినిజం ప్రతినిధి) అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక ఎస్ఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో గత రెండు రోజులుగా కొనసాగుతున్నటువంటి అల్ఫోర్స్ క్రికెట్ ఛాంపియన్షిప్ పోటీల ముగింపుకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఆయన మాట్లాడుతూవిద్యార్థులకు క్రీడలు తప్పనిసరి అన్నారు.విద్యార్థులకు మానసిక ఉల్లాసం కల్పించడం చాలా అవసరమని తద్వారా వారి యొక్క కార్యకలాపాలు చాలా హుషారుగా చేయగలుగుతారని తెలిపారు. ప్రతి విద్యార్థి క్రీడల్లో పాల్గొనడమే కాకుండా నైపుణ్యం సాధించే విధంగా శిక్షణ తీసుకొని వివిధ స్థాయిలో నిర్వహింపబడేటువంటి పోటీలలో పాల్గొని ప్రతిభ చాటాలని వారు సూచించారు. గత రెండు రోజులుగా జరుగుతున్నటువంటి అల్ఫోర్స్ క్రికెట్ ఛాంపియన్షిప్ పోటీలు నేడు ముగిసాయని, ఈ ఛాంపియన్షిప్ ను అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ కొత్తపల్లి కైవసం చేసుకున్నదని హర్షం వ్యక్తం చేశారు. అద్భుతమైన ప్రదర్శన కనబరచిన టీం సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అల్ఫోర్స్ పాఠశాలల ప్రిన్సిపాల్స్, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇండియన్ ఆయిల్, మారుతి సుజుకి ఒప్పందం

**-ఇంధన కేంద్రాలలో వాహన సేవల విస్తరణకు ఎంఓయూ**



హైదరాబాద్, జనవరి 12: ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, దేశంలో అగ్రగామి ప్రయాణికుల వాహన తయారీ సంస్థ మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ కస్టమర్ సౌకర్యాన్ని మరింత మెరుగుపరచే దిశగా ఒక కీలకమైన అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఈ ఒప్పందం ప్రకారం.. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన ఇండియన్ ఆయిల్ ఇంధన కేంద్రాల్లో మారుతి సుజుకి సేవా కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా ఇండియన్ ఆయిల్‌కు ఉన్న విశాలమైన జాతీయ స్థాయి నెట్‌వర్క్‌ను వినియోగించుకొని, వివిధ మారుతి సుజుకి సేవా సౌకర్యాలను ఇంధన కేంద్రాల వద్ద అందుబాటులోకి తీసుకురానున్నారు. దీనివల్ల మారుతి సుజుకి వాహన యజమానులు ఇంధనం నింపుకునే సర్వీసింగ్, చిన్న మరమ్మతులు చేయించుకునే అవకాశం లభిస్తుంది. ఇది వినియోగదారులకు మరింత సులభమైన, వేగవంతమైన, సమగ్ర అనుభవాన్ని అందించనుంది. ఈ భాగస్వామ్యంతో మారుతి సుజుకి ఇప్పటికే ఉన్న 5,780కు పైగా సేవా కేంద్రాల బలాన్ని మరింత పెంచనుంది. ఇంధన కేంద్రాల వద్దనే అధీకృత సేవలు అందించడం ద్వారా ఈ రెండు సంస్థలు కలిసి వాహన యజమానులకు వారి వాహన యాజమాన్య ప్రయాణమంతా 'వన్-స్టాప్ సొల్యూషన్'ను అందించనుంది.

ఈ సందర్భంగా ఇండియన్ ఆయిల్ డైరెక్టర్ (మార్కెటింగ్) సౌమిత్ర పీ శ్రీవాస్తవ మాట్లాడుతూ మా ఇంధన కేంద్రాల్లో విలువ కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచడంలో ఇండియన్ ఆయిల్ కట్టుబడి ఉందన్నారు. దేశం నలుమూలలా విస్తరించిన 41,000కు పైగా ఇంధన కేంద్రాల నెట్‌వర్క్ మాకు ఉందని తెలిపారు.

మారుతి సుజుకితో భాగస్వామ్యం ద్వారా మా ఇంధన సేవలతో పాటు ప్రపంచ స్థాయి ఆటోమొబైల్ నిర్వహణ సేవలను సమన్వయం చేస్తున్నామన్నారు. మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సర్వీస్) రామ్ సురేష్ ఆకెల్లా మాట్లాడుతూ మా కస్టమర్లకు వాహన సర్వీసింగ్‌ను సులభంగా, సౌకర్యవంతంగా మార్చాలన్నదే మా లక్ష్యమన్నారు. భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన మహారత్న సంస్థలలో ఒకటైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్‌తో భాగస్వామ్యం ద్వారా, వారి అపూర్వమైన విస్తృత నెట్‌వర్క్‌ను వినియోగించి, మా ఆఫ్టర్-సేల్స్ సేవలను కస్టమర్లు తరచూ సందర్శించే ప్రదేశాలకు తీసుకువెళ్తున్నామని పేర్కొన్నారు.

# సహాయోగ్ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షునిగా అందె లక్ష్మణ్ రావు

హైదరాబాద్ జనవరి 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );వి ఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు యొక్క ఎన్నికలు నిర్మల్ చంద్ గోలేచ ఆధ్వర్యములో ఆదివారం రోజున జరిగినవి, అందులో ఏకగ్రీవముగా మేనేజింగ్ ట్రస్టీ, అధ్యక్షునిగా అందె లక్ష్మణ్ రావు, ఉపాధ్యక్షునిగా బొమ్ము ఉపేందర్నాథ్ రెడ్డి, సెక్రటరీగా సుమనళిని ధర్మపురి, కోశాధ్యక్షునిగా భీమనపాటి హరి హరనాథ్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మోహన్ కుమార్ పాణిగ్రహిలు ఎన్నిక కాబడ్డారు, తత్ పర్యంతం ఏకాభిప్రాయముతో నిర్మల్ చంద్ గోలేచ, దిలీప్ కక్కడ్ లను తమ సలహాదారులుగా నియమించు కోవడం జరిగినది. ఇట్టి సందర్భముగా సేవా భావముతో ట్రస్టు ప్రజా ప్రయోగ కార్యక్రమములలో భాగముగా ఎండా కాలంలో రహదారి బాటసారుల దప్పిక తీర్చడం కొరకు 9 చోట్ల త్రాగు నీటి సరఫరా నిమిత్తం చలివేంద్రములను ఏర్పాటు చేయడానికి నిర్ణయించడం జరిగినది, అదే మాదిరి స్థానిక భక్తుల సౌకర్యార్థం పూజకు కావలసిన సామగ్రి ఉచితముగా అందించి సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం చేయాలని సంకల్పించడం జరిగినది.

ఇట్టి కార్యక్రమంలో ట్రస్టు బోర్డు సభ్యులు, సలహాదారులతో పాటు ట్రస్టు సభ్యులు తబ్రేజ్ హుస్సేన్, బొడ్డు శ్రీధర్, నరోత్తం సింగ్, తమ్మిశెట్టి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి లో ప్రసిద్ద హజ్రత్ ఫతే ఖాన్ దర్గా 141వ ఉర్సు ఉత్సవాలు

**-ఉర్సు ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసిన టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**

సంగారెడ్డి జనవరి 12 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ).;సంగారెడ్డి పట్టణంలోని ప్రసిద్ధ ఫతేఖాన్ దర్గా 141 ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం ప్రారంభమైన ఈ ఉత్సవాలు ఆదివారంతో ముగుస్తాయి. శనివారం టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఫతేఖాన్ దర్గా ను మైనార్టీ నేతలు దర్గా కమిటీ సభ్యులు వక్ఫ్ అధికారులతో కలిసి సందర్శించారు. ఫతే ఖాన్ బాబా దర్గా లో చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.. అనంతరం ఖవ్వాలి కార్యక్రమంలో పాల్గొని అందరికి ఫతే ఖాన్ దర్గా ఉర్సు ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. ఉర్స్ ఉత్సవాలకు వచ్చిన యాత్రికులతో జగ్గారెడ్డి మాట్లాడారు. యాత్రికులకు భోజన వసతి, మంచి నీళ్లు లాంటి ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని దర్గా కమిటీ సభ్యులకు సూచన చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్హాఫిజ్ షేక్ షఫీ, మొయిజ్ తాహేర్ కూన సంతోష్ కిరణ్ గౌడ్ ,గౌస్ మరియు వక్ఫ్ అధికారులు సంగారెడ్డి పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: **BAISA DEVADAS.**

RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com